

# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY

ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
ఆవుల విజయభాస్కర రెడ్డి
ఆళ్లగడ్డ
9440232308,9494498787

PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి శుక్రవారం 03-06-2022 సంపుటి : 03 సంచిక : 254 పేజీలు : 4 వెల : రూ 3-00


## ప్రధానితో ముగిసిన సీఎం జగన్ భేటీ





అమరావతి : ప్రధాని నరేంద్ర మోదీతో ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భేటీ అయ్యారు. జన్‌పథ్‌లోని ప్రధాని నివాసానికి వెళ్లిన సీఎం జగన్ దాదాపు 45 నిమిషాల పాటు సమావేశమయ్యారు. వీరిద్దరి మధ్య పలు కీలక ఆర్థిక, రాజకీయ అంశాలపై చర్చ జరిగినట్లు సమాచారం. అనంతరం ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ తో భేటీ కానున్నారు. ఉదయం 11. 30 గంటలకు తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి బయలు దేరిన సీఎం గన్నవరం వరకు రోడ్డు మార్గాన అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి వెళ్లారు. మధ్యాహ్నం 1.45 ఢిల్లీకి చేరుకున్న ఆయన ప్రధానితో సమావేశమయ్యారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న పలు సమస్యలను, ఏపీ విభజన చట్టాన్ని అమలు చేయాలని, పోలవరం ప్రాజెక్టుకు పెండింగ్ నిధులు విడుదల చేయాలని కోరినట్లు సమాచారం . కాగా త్వరలో జరుగనున్న రాష్ట్రపతి ఎన్నిక విషయంలో మోదీ జగన్‌తో చర్చించినట్లు సమాచారం. జగన్ వెంట ఎంపీ విజయసాయి రెడ్డి కూడా ఉన్నారు.

## ఆత్మకూరు ఉప ఎన్నికపై క్లారిటీ ఇచ్చిన చంద్రబాబు



అమరావతి : కృష్ణా జిల్లాలోని ఆత్మకూరు ఉప ఎన్నికల్లో పోటీపై టీడీపీ అధినేత చంద్రబాబు క్లారిటీ ఇచ్చారు. చనిపోయిన కుటుంబ సభ్యులకే ఉప ఎన్నికల్లో సీటు ఇస్తే పోటీ పెట్టకూడదనేది టీడీపీ విధానమని స్పష్టం చేశారు. పార్టీ నేతలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. గౌతమ్ రెడ్డి మృతితో వచ్చిన ఉప ఎన్నికల్లో ఈ విధానంతోనే పోటీకి దూరంగా ఉంటున్నామని వెల్లడించారు. ఉప ఎన్నికలపై వైసీపీ సవాళ్లు నీచంగా ఉన్నాయని విమర్శించారు. బద్వేలులో ఎందుకు పోటీ పెట్టలేదో ఆత్మకూరులో కూడా అందుకే పోటీ పెట్టడం లేదని తెలిపారు. ఏపీలో అధికార పార్టీ నేతలు ప్రజలు, ఉద్యోగులపై దాడులు చేయడం పరిపాటిగా మారిందని ఆరోపించారు. ఏఈ సూర్యకిరణ్‌పై వైసీపీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా దాడి చేయడం దారుణమని , వైసీపీ మూకలు దాడులకు పాల్పడుతుంటే ఏపీ సీఎం జగన్ ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించారు. పోలవరం డయాఫ్రం వాల్ దెబ్బతినడానికి మూడేండ్ల నిర్వహణ వైఫల్యమే కారణమని ఆరోపించారు.

## అధికార పార్టీ నాయకుల ఉన్మాదం కట్టలు తెంచుకుంటోంది:లోకేష్

అమరావతి: అధికార పార్టీ నాయకుల ఉన్మాదం కట్టలు తెంచుకుంటోందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రతిపక్షాలు, ప్రజలు అయిపోయారని... ఇప్పుడు ప్రభుత్వ ఉద్యోగులపై వైసీపీ అసెంబ్లీ రౌడీలు పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తన అనుచరుల బిల్లులు చేయలేదని పోలవరం ఏఈ సూర్యకిరణ్‌ను వైసీపీ రౌడీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా కొట్టడం దారుణమన్నారు. మంత్రి,



ఉన్నతాధికారుల సమక్షంలోనే ఇంజనీరుపై దాడి జరిగినా ఎవరూ ఆపే ప్రయత్నం కూడా చెయ్యకపోవడం విచారకరమని తెలిపారు. ఉద్యోగుల హక్కులు, ప్రయోజనాల కోసం పోరాడే ఉద్యోగ సంఘాల నాయకులు ఈ దాడి ఖండించకపోవడం అన్యాయమే అని అన్నారు. ఏఈ సూర్య కిరణ్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. దాడి చేసిన ఎమ్మెల్యే జక్కంపూడి రాజాని తక్షణమే అరెస్ట్ చెయాలని డిమాండ్ చేశారు. బాధితుడు ఏఈ సూర్య కిరణ్‌కు న్యాయం చేయాలని లోకేష్ అన్నారు.

## పబ్లిక్ గార్డెన్స్‌లో జాతీయ జెండా ఎగురవేసిన సీఎం కేసీఆర్

హైదరాబాద్: పబ్లిక్ గార్డెన్స్‌లో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ప్రారంభమయ్యాయి. సీఎం కేసీఆర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అంతకుముందు గన్‌పార్కులో అమరవీరులకు నివాళులర్పించారు. రాష్ట్ర అవతరణ వేడుకలు ప్రగతి భవన్‌లో ఘనంగా జరిగాయి. ప్రగతి భవన్ ఆవరణలో సీఎం కేసీఆర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. జాతీయ గీతం ఆలపించారు. అనంతరం మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు సంతోష్ కుమార్, దీవకొండ



దామోదర్ రావు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, వివేకానంద, సీఎస్ సోమేశ్ కుమార్, డీజీపీ మహేందర్ రెడ్డి, ప్రగతి భవన్ సిబ్బంది పాల్గొన్నారు.

## నరకం చూపిస్తారా.. కన్నీళ్లు పెట్టుకున్న దివ్యవాణి

విజయవాడ: టీడీపీ మాజీ నాయకురాలు దివ్యవాణి తెలుగుదేశం పార్టీపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. టీడీపీకి రాజీనామా చేసిన తర్వాత 'సాక్షి'తో మాట్లాడిన దివ్యవాణి.. పార్టీలో తనకు జరిగిన అన్యాయంపై ఉద్వేగానికి లోనయ్యారు. కన్నీరు పెట్టుకున్నారు. ఏడాదిగా టీడీపీలో తనకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని వాపోయారు. పార్టీలో ఏం జరుగుతుందో ఉన్నది ఉన్నట్టుగా చెప్పానని.. సమస్యను లోకేష్ దృష్టికి తీసుకెళ్తే.. టీడీ జనార్ధన్‌కు చెప్పమన్నారని.. దివ్యవాణి ఆవేదన వ్యక్తం చేశారు. టీడీ జనార్ధన్‌ను ప్రశ్నించినందుకు



నరకం చూపిస్తారా అంటూ ఆమె కన్నీటి పర్యంతం అయ్యారు. "టీడీపీలో నన్ను ఏడాదిగా అవమానించారు. మత మార్పిడిలపై చంద్రబాబు కామెంట్లను తప్పుపట్టాను. నిజం మాట్లాడినందుకు నన్ను టార్గెట్ చేశారు. జనార్ధన్ చాలా సార్లు అవమానించాడు. చంద్రబాబు చుట్టూ దొంగలున్నారు. వాళ్ల కనీసం చంద్రబాబుతో మాట్లాడనివ్వలేదు. చంద్రబాబు పీఏ రాజగోపాల్ చాలాసార్లు అవమానించాడు. బాలకృష్ణ కంటే నేనే ఎక్కువగా టీడీపీ కోసం పనిచేశాను. బాలకృష్ణ ఏనాడైనా అమరావతికి వచ్చారా?. మహానాడులో ఎన్టీఆర్‌కు భారతరత్న కోసం తీర్మానం చేయలేదు. అనితకి డబ్బులిచ్చి మేకప్ వేయించి నారీ భేరీ చేశారు. అన్ని జిల్లాల్లో ఏం జరిగిందో కూడా తెలుసుకోలేదు. గ్రీష్మ అలా తొడగొట్టడం మాత్రం తప్పు. ఆడవాళ్ల ముందు తొడగొడితే పర్వాలేదు. మగాళ్ల దగ్గర తొడగొట్టడం మంచి పద్ధతి కాదని" దివ్యవాణి అన్నారు. 'తాను ఏ పార్టీలో చేరుతానో ఇప్పుడే చెప్పలేనన్నారు. తెలుగుదేశం పార్టీలో ఆడవాళ్లంతా ఏడుస్తున్నారన్నారు. టీడీపీలో ఆడవాళ్లకు అవకాశాలు రావాలంటే ఆ నలుగురు చుట్టూ తిరగాలన్నారు. ఆ నలుగురికి ఏం కావాలంటే అది చేస్తేనే పదవులు. టీడీపీ నుంచి జయసుధ, జయప్రద, రోజా ఇందుకే వెళ్లిపోయారు" అంటూ దివ్యవాణి వ్యాఖ్యానించారు.

## తెలంగాణను సరికొత్త శిఖరాలకు తీసుకెళ్దాం.. కేటీఆర్ ట్వీట్



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు. రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి తెలంగాణ సాధించిన ప్రగతిని చూస్తుంటే ఎంతో సంతృప్తిని ఇస్తుందన్నారు. ఈ ఉత్తేజకరమైన జర్నీలో భాగమైనందుకు ఆనందంగా ఉందన్నారు. ఈ చారిత్రాత్మకమైన రోజున తెలంగాణను సరికొత్త శిఖరాలకు తీసుకెళ్లేందుకు పునరంకితం అవుదామని కేటీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

## ఏపీ సీఎం జగన్ జవాబు చెప్పాలి : దేవినేని ఉమ

అమరావతి : రైతుల కడగండ్లను తీర్చేందుకు టీడీపీ హయాంలో ప్రారంభించిన పోలవరంను ఎప్పుడు పూర్తి చేస్తారో చెప్పలేని నిస్సాహయ స్థితిలో వైసీపీ ప్రభుత్వం ఉందని టీడీపీ నాయకుడు దేవినేని ఉమ ఆరోపించారు. పోలవరాన్ని పూర్తి చేస్తామని డెడ్‌లైన్ పెట్టినప్పుడు లేదుగానీ డయాఫ్రం వాల్‌పై మాట్లాడడం ఇప్పుడు గుర్తుకొచ్చిందా అని సీఎం జగన్‌ను ప్రశ్నించారు.



జాతీయ ప్రాజెక్టును ఎప్పుడు పూర్తి చేస్తారో రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. టీడీపీ హయాంలో పోలవరం పనులు 75 శాతం పూర్తయ్యాయని పేర్కొన్నారు. రూ. 11,537 పనులు చేపట్టామని వివరించారు. 2018లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 16 జాతీయ ప్రాజెక్టు పనుల్లో బెస్ట్ ఇంప్లిమెంటేషన్ ప్రాజెక్టుగా పోలవరానికి ఇచ్చిందని గుర్తు చేశారు. వైసీపీ అధికారంలోకి రాగానే రివర్స్ టెండరింగ్ పేరిట పనులు నిలిపివేసి చారిత్రక తప్పిదం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ మూడేండ్ల పాలనలో ఎంతమేర పూర్తి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. పోలవరం నిర్వాసితులకు ఎంత ఖర్చు చేశారని, ఎన్ని ఇండ్లు కట్టారని ఆరోపించారు.

## దేవినేని ఉమకు అంతా తెలిస్తే.. అప్పుడేం చేశారు: మంత్రి అంబటి

ఏలూరు: టీడీపీ నేతల వ్యాఖ?యలపై ఏపీ జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. మంత్రి రాంబాబు గురువారం మీడియాతో మాట్లాడుతూ.."ఖరీఫ్ కోసం గోదావరీ డెల్టాకు నీరు విడుదల చేశాము. ఈరోజు పోలవరం పనుల పురోగతిపై అధికారుతో సమీక్ష నిర్వహించాము. సాధ్యమైనంత త్వరలో పోలవరం పూర్తి చేస్తాము. పోలవరంపై అనేక అవాస్తవ



కథనాలు రాస్తున్నారు. డయాఫ్రమ్ వాల్ టీడీపీ అవగాహన రాహిత్యం వల్లే దెబ్బతిన్నది. రివర్స్ టెండరింగ్ వల్ల జరిగిందని చంద్రబాబు అంటున్నారు. నాకు మాములు వాల్‌కి డయాఫ్రమ్ వాల్‌కి తేడా తెలియదని వ్యంగంగా అంటున్నారు. పోలవరం ప్రాజెక్టుపై ప్రావీణ్యం కలిగిన వ్యక్తి దేవినేని ఉమా అయితే.. డయాఫ్రం వాల్ దెబ్బ తిన్నప్పుడు ఏం చేశారు. వారు నిర్మించిన డయాఫ్రమ్ వాల్ దెబ్బ తినటానికి కారణం ఎవ్వరు?. కాపర్ డామ్ పూర్తి కాకుండా డయాఫ్రమ్ వాల్ చేపట్టడం తప్పు కాదా?. ఏపీకి లైఫ్ లైన్ లాంటిది పోలవరం. దీనికి కారణమైన మిమ్మల్లి ప్రజలు క్షమించరు" అంటూ వ్యాఖ్యానించారు.

## ఆటవీ శాఖ అధికారులతో మంత్రి పెద్దిరెడ్డి సమీక్ష

అమరావతిసచివాలయంలో అటవీశాఖ అధికారులతో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజలకు అహ్లాదాన్ని, ఆరోగ్యాన్ని అందించేలా నగర వనాల అభివృద్ధి జరుగుతోంది. రాష్ట్రంలో ప్రస్తుతం 23 నగరవనాలు, 7 టెంపుల్ ఎకో పార్క్ లు ఉన్నాయి. ఈ ఏడాది పలమనేరు, కర్నూలు, పుట్టపర్తి, ప్రొద్దుటూరు, చిత్తూరు, మదనపల్లిలో కొత్త నగరవనాలు. మొత్తం రూ. 18.02 కోట్లతో 220.48 ఎకరాల్లో ఈ నగరవనాలను అభివృద్ధి చేస్తున్నాం. రాష్ట్రంలోని 120 అర్బన్ లోకల్ బాడీల పరిధిలో కనీసం ఒక నగరవనం ఏర్పాటు లక్ష్యంగా పెట్టుకున్నాం. జిల్లా కలెక్టర్ల్ల, మున్సిపల్ అధికారులతో అటవీశాఖ



అధికారులు సంయుక్త సమావేశాలు నిర్వహించాలి. నగరవనం, టెంపుల్ ఎకో పార్క్ ల కోసం ఈ ఏడాది 2022-23 లో 14.94 కోట్లు మేర బడ్జెట్ కేటాయింపులు జరిపామని మంత్రి వెల్లడించారు

## నవ్యాంధ్ర ప్రదేశ్ ఏర్పడి 8 ఏళ్లు పూర్తి: తులసి రెడ్డి

రాష్ట్ర విభజన జరిగి.. నవ్యాంధ్ర ప్రదేశ్ ఏర్పడి సరిగ్గా గురువారం నాటికి 8 ఏళ్లు పూర్తి అయ్యాయని ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తులసి రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ ఈ 8 ఏళ్ల కాలంలో కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో టీడీపీ, వైసీపీల వల్ల రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. విభజన సంధర్భంగా కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నవ్యాంధ్ర ప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, ప్రత్యేక ప్యాకేజీ, కడప జిల్లాలో ఉక్కు కర్మాగారం, పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా, విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్, ఐఐటి, ఎన్ఐటి లాంటి 13 కేంద్రీయ సంస్థల ఏర్పాటు... ఇలా 25 వరాలు ఇచ్చిందన్నారు. ఈ వరాలు అమలై ఉంటే సీమాంధ్ర స్వర్ణాంధ్ర అయి ఉండేదన్నారు. 2014 లేక 2019లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఉంటే ఈ పాటికి ఈ వరాలన్నీ అమలై ఉండేవన్నారు. కానీ దురదృష్టవశాత్తూ 2014, 2019లో కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో 2014లో టీడీపీ, 2019లో వైసీపీ అధికారంలోకి రావడంతో పై వరాలు అమలుకు నోచుకోలేదన్నారు. రాష్ట్ర శ్రేయస్సు దృష్ట్యా వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని తులసి రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# సంపాదకీయం

శుక్రవారం 03-06-2022

## అప్పుడు కళకళ... ఇప్పుడు విలవిల

'కర్ణుడి చావుకు కారణాలు వేయి' అన్నట్టుగా ఉంది శ్రీలంక పరిస్థితి. ఒకప్పుడు విదేశీ పర్యాటకులతో నిత్యం కళకళలాడుతూ ఉండే శ్రీలంక ఇప్పుడు పూర్వ వైభవాన్ని కోల్పోయింది. నడి సంద్రంలో దిశ కోల్పోయిన నావ గమ్యానికి చేర్చే సమర్థవంత నావికుడి కోసం ఎదురు చూస్తున్నట్టుగా ఉంది. పాలకుల వారసత్వ పాలన, అనాలోచిత, అసమర్థ విధానాలు, పెచ్చుమీరిన లంచగొండితనం తదితర కారణాలతో దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలయిపోయింది. మాజీ ప్రధాని మహేంద్ర రాజపక్స, అతని కుటుంబసభ్యులు సొంత ప్రాబల్యం, విలాసాల కోసం దేశ హితాన్ని పక్కన బెట్టారు. ఒంటెత్తు పోకడలతో, స్వల్పకాలిక ప్రయోజనాలతో ప్రజలను ఆకర్షించేందుకు 2019లో నిర్హేతుక పన్నుల విధానాలను ప్రవేశపెట్టి దేశ ఆర్థిక వ్యవస్థను గత 70 సంవత్సరాలలో ఎన్నడూ లేనంతగా ఛిన్నాభిన్నం చేసారు. ప్రచండ వేగంతో విస్తరించిన కరోనా ప్రపంచ దేశాలతోపాటు శ్రీలంక ఆర్థిక వ్యవస్థ పైనా తీవ్ర దుష్ప్రభావం చూపింది. పాలకుల తప్పిదాల కారణంగా నేడు శ్రీలంక ప్రజలు ఆదాయం, కొనుగోలు సామర్థ్యం గణనీయంగా తగ్గి తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నారు. క్షేత్ర స్థాయిలో సమగ్ర అధ్యయనం చేపట్టకుండా రసాయనిక ఎరువులపై నిషేధం విధించి, సేంద్రియ సేద్యం వైపు మారాలని మహేంద్ర రాజపక్స తీసుకున్న నిర్ణయం వ్యవసాయ మీద తీవ్రం ప్రభావితం చూపింది. ఆహార ధాన్యాల కొరత ఏర్పడింది. తరువాత ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నప్పటికీ, అప్పటికే జరగాల్సిన నష్టం జరిగింది2010లో ఎనిమిది శాతం ఉన్న శ్రీలంక తలసరి ఆదాయం (జీడీపీ) 2012లో స్వల్పంగా పెరిగినప్పటికీ, ఆ తరువాత క్రమంగా క్షీణించింది. 2022 లో అది నాలుగు శాతం కన్నా తక్కువగా ఉండబోతోందని 'సెంట్రల్ బ్యాంకు ఆఫ్ శ్రీలంక' అంచనా వేసింది. ఆగష్టు 2021 నుండి ద్రవ్యోల్బణం క్రమంగా పెరుగుతూ ఏప్రిల్ 2022 నాటికి 30 శాతానికి చేరడం దిగజారుతున్న దేశ ఆర్థిక స్థితికి అద్దం పడుతోంది. ఆర్థిక స్థితిని గాడిన పెట్టేందుకు మార్చి 9, న రూపాయి విలువను తగ్గించినప్పటికీ పరిస్థితిలో మార్పు రాలేదు. అమెరికా డాలర్‌తో 33 శాతం తగ్గి రూ. 358.57కు, భారత్‌తో 31.60 శాతం, యూరో తో 31.50 శాతం, పౌండ్ స్టెర్లింగ్ తో 31.10 శాతం, జపాన్ యెన్‌తో 28.70 శాతం మేరకు తగ్గింది. శ్రీలంక ప్రస్తుత ఆర్థిక వ్యవస్థ 'ద్విలోటు'కు చక్కని ఉదాహరణ అని 'ఆసియా అభివృద్ధి బ్యాంకు' 2019 లో విడుదల చేసిన వర్కింగ్ పేపర్‌లో నివేదించింది. 'ద్విలోటు' అంటే ఒక దేశ వ్యయం ఆ దేశ ఆదాయాన్ని మించి పైకి ఎగబాకడం అని అభివర్ణించింది. నిరుద్యోగం సాధారణ సమస్యగా మారి కుటుంబ ఆదాయం తగ్గడంతో ద్రవ్యోల్బణం తారస్థాయికి చేరింది. దేశంలో పేదల సంఖ్య 2020 నాటికి 11.70 శాతానికి చేరినట్లు ప్రపంచ బ్యాంకు అంచనా వేసింది. కరోనా నేపథ్యంలో 50 లక్షల కుటుంబాలకు రూ. ఐదు వేల చొప్పున అందచేసినప్పటికీ ఊరట కల్పించలేకపోయింది. దిగుమతులకు తీవ్ర విఘాతం ఏర్పడి ఆహారం, మందులు, పెట్రోల్, డీజిల్ లాంటి నిత్యావసరాల కోసం ప్రజలు గంటల తరబడి లైన్లలో నిలబడడం సాధారణంగా మారిపోయింది. రష్యా-ఉక్రెయిన్ దేశాల మధ్య యుద్ధం కారణంగా పెట్రోల్ ధరలు దాదాపు 92 శాతం, డీజిల్ ధరలు దాదాపు 76 శాతం పెరిగాయి. డిమాండ్‌కు తగ్గట్టు విద్యుత్ సరఫరా చేయలేకపోవడంతో ప్రభుత్వం గంటలకొద్దీ కరెంట్ కోతలు ప్రకటించింది. శ్రీలంక విదేశాలకు 51 బిలియన్ డాలర్ల రుణాలు చెల్లించవలసి ఉన్నదని ఐఎంఎఫ్ పేర్కొంది. ప్రఖ్యాత రేటింగ్ సంస్థ మూడీస్ అంచనా ప్రకారం శ్రీలంక విదేశీ మారక ద్రవ్య నిల్వలు గత రెండు సంవత్సరాలలో 70 శాతం తగ్గి కేవలం రెండు బిలియన్ డాలర్లకు చేరాయి. ఈ మొత్తం కనీసం రెండు నెలల దిగుమతులకు చెల్లించాల్సిన మొత్తానికి కూడా సరి సమానం కాదు. గత్యంతరం లేని పరిస్థితులలో ఆ దేశం అంతర్జాతీయ ద్రవ్య నిధి సహా విదేశీ రుణాల చెల్లింపులకు సమయం కోరాలని నిర్ణయించుకుందిరాజపక్స కుటుంబీకుల హయాంలో అవధులు లేకుండా కొనసాగిన లంచగొండితనం, జాతీయ ఆస్తులను చైనాకు అమ్మడం, వారసత్వ రాజకీయాలు, ఆర్భాటాల కోసం దేశ ఆర్థిక పరిస్థితిని పరిగణనలోకి తీసుకోకుండా అత్యంత అధునాతన మౌలిక సదుపాయాల రూపకల్పనకు విచ్చలవిడిగా ఖర్చు చేయడం ఆ దేశ ఆర్థిక కుంగుబాటుకు దారితీసింది. అన్ని వస్తువులపై పన్నులను ఎనిమిది శాతానికి తగ్గించడంతో ధరలు అమాంతం తగ్గిపోయి ప్రభుత్వ ఆదాయం పడిపోయింది. ఆదాయపు పన్ను పరిమితిని రూ.5 లక్షల నుండి రూ.30 లక్షలకు పెంచడంతో ఆ స్థాయిలో సంపాదించేవారు లేక ఆదాయం తగ్గింది. వాణిజ్యరంగం పన్నులను 14 శాతానికి తగ్గించారు. జాతి నిర్మాణం కోసం వ్యాపార వర్గాలు చెల్లించే రెండు శాతం పన్నును కూడా ఎత్తివేశారు. రైతులకు, చేపలు, పశుసంవర్ధక పరిశ్రమలకు పూర్తి పన్ను మినహాయింపు ప్రకటించారు. తేయాకు తోటలలో పని చేసే కూలీల దినసరి వేతనాన్ని రూ.1000 కి పెంచారు. కార్మికుల కనీస నెలసరి వేతనాన్ని రూ.12,500 కి పెంచడం ద్వారా రాజపక్సలు ఓట్లను భారీగా దండుకోగలిగారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగుల పన్నును 24 శాతం నుండి 15 శాతానికి కుదించారు. స్టేట్ బ్యాంక్ ఉద్యోగులకు పింఛను ప్రకటించారు. అపార్టుమెంట్లపై 15 శాతం ఎయిను ఉపసంహరించడంతో యువ గృహ కొనుగోలుదారులు, భవన నిర్మాణ వ్యాపారుల సంతోషానికి అవధులు లేకుండా పోయింది. అంతర్జాతీయ విపణిలో ధరలు పెరుగుతున్న తరుణంలో భారత్ నుండి పెట్రోల్ దిగుమతి చేసుకుంటూ, మన దేశంలో కన్నా ధర తక్కువ ఉండేలా చేసి ఆదాయాన్ని కోల్పోయేలా చేశారు. చైనా సహా ఇతర దేశాల నుండి రుణాలను తీసుకుని దేశ ఉత్పాదకతకు ఏమాత్రం తోడ్పడని విలాసవంత ఆధునీకరణలకు, రహదారులకు, ఇతర మౌలిక సదుపాయాల రూపకల్పనకు ఖర్చు చేయడంతో అవి నేడు ఐరావతాలుగా మారాయి. శ్రీలంక నేటి స్థితిని ప్రత్యక్షంగా చూస్తున్న భారత్‌లాంటి ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాల పాలకులు విచక్షణారహితంగా ఉచితాల ఎరలు చూపి ప్రజలను బిచ్చగాళ్ళుగా మార్చే అనైతిక విధానాలకు స్వస్తి పలికి, ఉత్పాదకత పెంచే ప్రణాళికలను రచించి దేశ ప్రగతికి పాటుపడుతూ, ఉన్నత ప్రమాణాలను పాటిస్తూ, భావితరం నాయకులకు మార్గదర్శకులుగా నిలవాలి.

# ఆచితూచి చంద్రబాబు అడుగులు



విజయవాడ, జూన్ 2,తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తేవాలని ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు తహతహలాడుతున్నారు. 72 ఏళ్ల చంద్రబాబు తన వయస్సు గురించిన ఆందోళనలను కూడా పక్కనబెట్టి పార్టీ కోసం శ్రమిస్తున్నారు. 2024 ఎన్నికల్లో వైసీపీని గద్దె దించటమే లక్ష్యంగా ముందుకు కదులుతున్నారు. వీలైనంత ఎక్కువ సమయం ప్రజల మధ్య ఉండేందుకు టీడీపీ అధినేత ప్రయత్నిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా టీడీపీ ఇప్పుడు అనేక రాజకీయ సవాళ్లు ఎదుర్కొంటోంది. వైసీపీతో పోల్చి చూస్తే టీడీపీలో యువతరం నేతల లేమి స్పష్టంగా కనిపిస్తోంది. ఇప్పటికీ చంద్రబాబు తన తరం నేతల మీద ఆధారపడి బండి లాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవలి మహానాడును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహించారు. 'మహానాడు'కు ముందు టీడీపీ అధినేత చాలా కసరత్తు చేశారు. కొంత కాలంగా పార్టీ క్యాడర్‌తో తరచూ వర్చువల్ సమావేశాలతో టచ్‌లో ఉన్నారు. కార్యకర్తలకు నిరంతం అందుబాటులో ఉన్నారు. ఆయన శ్రమ మహానాడులో కనిపించిందని పార్టీ వర్గాలు అంటున్నారు. మహానాడు గ్రాండ్ సక్సెస్ అయిందనే భావనలో టీడీపీ నాయకత్వం ఉంది. రాజకీయ వర్గాలలో కూడా ఇలాంటి అభిప్రాయమే వ్యక్తమవుతోంది. కనీసం రెండు లక్షల మంది కార్యకర్తలు అభిమానులు ఈ సభకు హాజరయ్యారని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. తీవ్ర నిరాశలో ఉన్న టీడీపీ శ్రేణులకు ఇది గొప్ప ఉత్సాహం ఇస్తుందనటంలో ఎలాంటి సందేహం లేదు. పార్టీ తిరిగి అధికారాన్ని దక్కించుకుంటుందన్న నమ్మకాన్ని వారిలో తప్పకుండా ఇది పెంచుతుంది. ప్రస్తుత ఎన్నికల రాజకీయాల్లో అధికార పార్టీకైనా, విపక్షాలకైనా ఓ బలమైన ఎన్నికల నినాదం అనివార్యం. 2024 ఎన్నికల కోసం 'క్విట్ జగన్, సేవ్ ఆంధ్రప్రదేశ్' అనే స్లోగన్‌ను మహానాడు వేదికగా చంద్రబాబు నినదించారు. 2024కి సన్నద్ధతకు పిలుపుగా ఈ నినాదాన్ని చూడవచ్చు. ఇక నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల మధ్యకు వెళ్లి నిరంతరం వైసీపీ పాలనా వైఫల్యాలను ప్రచారం చేయాలని చంద్రబాబు కార్యకర్తలకు బోధించారు. 2019 అసెంబ్లీ ఎన్నికలలో టీడీపీ దాదాపు 40 శాతం ఓట్లు సాధించింది. అయితే 175 అసెంబ్లీ స్థానాలలో కేవలం 23 సీట్లు మాత్రమే గెలవగలిగింది. మరోవైపు వైఎస్ఆర్‌సీపీ దాదాపు 50 శాతం ఓటింగ్‌తో 151 చోట్ల గెలిచి చరిత్ర సృష్టించింది. ఆ ఘోర పరాజయం టీడీపీ శ్రేణులను చెల్లాచెదురు చేసింది. ఇంటిపోరు.. అంతర్గత సమస్యలతో కుదేలైన పార్టీని తిరిగి బలోపేతంచేసి ఎన్నికలకు సిద్ధం చేయటం అంత సులభం కాదు. అందుకే తన వయస్సును కూడా లెక్క చేయకుండా.. విశ్రమించకుండా చంద్రబాబు పార్టీ కోసం శ్రమిస్తున్నారని టీడీపీ వర్గాలు అంటున్నాయి. వైసీపీ ప్రభుత్వ వ్యతిరేకతను ఇప్పటి నుంచే బలంగా ప్రజలలోకి తీసుకువెళ్లి ఎన్నికల సమయానికి తమకు గెలుపు వాతావరణం సృష్టించుకోవటమనే ఏకైక ఎజెండాతో చంద్రబాబు ముందుకు సాగుతున్నారు. అందుకే ఆయన నిరంతర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ఆరోపణలు, విమర్శలు చేయటమే పనిగా పెట్టుకున్నట్టు కనిపిస్తోంది. వైసీపీ ప్రభుత్వ విధానాల వల్ల రాష్ట్రం దివాళా తీసిందని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లేందుకు టీడీపీ నాయకత్వం ప్రయత్నిస్తోంది. పలు ప్రజా సమస్యలు, అధిక ధరలు, రైతు బాధలను టీడీపీ ప్రధానాస్త్రాలుగా మలుచుకుంటోంది. జగన్ మూడేళ్ల పాలనలో రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలు నాశనమయ్యాయని, ప్రజాస్వామ్యం లేకుండా పోయిందని.. వైసీపీ నేతలు భయోత్పాతం సృష్టిస్తున్నారంటూ చంద్రబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నారు. ప్రజలపై అధిక పన్నుల భారం మోపి నానా ఇబ్బందులు పెడుతున్నారంటూ ప్రజాక్షేత్రంలో నిప్పులు చెరుగుతున్నారు. న్యాయం కోసం పోలీసులను ఆశ్రయిస్తున్న వారిపైనే తిరిగి కేసులు పెడుతున్న పరిస్థితి ఉందని, రౌడీలతో కొట్టిస్తున్నారని, ఆ భయంతో ప్రజల్లో భాద, చిరాకు అసహనం పెరిగిందని టీడీపీ అంటోంది. వాటిని ప్రజల్లోకి తీసుకువెళ్లటం తన బాధ్యత అంటున్నారు చంద్రబాబు. అయితే టీడీపీ ఆరోపిస్తున్నట్టు నిజంగానే క్షేత్ర స్థాయిలో ఆ పరిస్థితి ఉందో లేదో తెలియదు. వైఎస్ జగన్ ప్రజా సంక్షేమ పథకాల ముందు చంద్రబాబు ఆరోపణలు ఎంతవరకు పనిచేస్తాయో కూడా తెలియదు. వైసీపీ తన మూడేళ్ల పాలనలోఅనేక ప్రత్యక్ష ప్రయోజన బదిలీ పథకాలు ప్రవేశపెట్టింది. తద్వారా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా నిధులు బదిలీ చేస్తోంది. ఇందుకు గానూ ప్రభుత్వం గడచిన 30 నెలలలో రూ.1.16 లక్షల కోట్లు ఖర్చు చేసింది. తమ పట్ల ప్రజలలో అసలు వ్యతిరేకతే లేదని వైసీపీ నాయకత్వం పూర్తి విశ్వాసంతో ఉంది. ఇదిలా ఉంటే.. వచ్చే ఎన్నికల్లో టీడీపీ ఒంటరిగా వెళుతుందా? పొత్తులు పొట్టుకుంటుందా అనే దానిపై ఇప్పటికైతే స్పష్టత లేదు. పొత్తుల అంశంపై మహానాడులో సిగ్నల్ ఇస్తారని చాలా మంది బావించారు. కానీ ఆ అంశం ప్రస్తావనకే రాలేదు. ఎన్నికలకు ఇంకో రెండేళ్ల సమయం ఉన్నందున బహుశా దాని గురించి ఇప్పుడే ఎందుకు చర్చ అని బావించి ఉండవచ్చు. పైగా ఇప్పుడు పొత్తులన ప్రస్తావన తీసుకువస్తే ప్రజల ఆలోచనలు ప్రభుత్వ వైఫల్యాల నుంచి పక్కకు జరిగి పొత్తుల మీదకు వెళుతుంది. ఇప్పటికిప్పుడు టీడీపీ టార్గెట్ వీలైనంత ఎక్కువగా ప్రజలలో ప్రభుత్వ వ్యతిరేకత వచ్చేలా చేయటం. ప్రజలు మార్పు కోరుకుంటున్నారనే సందేశాన్ని బలంగా వినిపించటం. అలాగే ప్రజాక్షేత్రంలో టీడీపీ విశ్వసనీయతను పెంచటం. ఇవి బాబు తక్షణ లక్ష్యాలని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# వివేకా హత్య కేసులో రోజుకో ట్విస్ట్

కడప, జూన్ 2, ఏపీ సీఎం జగన్ సొంత బాబాయ్, మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు ఊహించని మలుపులు తిరుగుతోంది. ఈ కేసులో ఏ 5 గా ఉన్న దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి భార్య తులశమ్మ పులివెందుల కోర్టులో వేసిన ప్రైవేట్ కేసుపై మంగళవారం కోర్టులో విచారణ జరిగింది. వివేకా హత్య కేసుకు సంబంధించి మరి కొందర్ని కూడా సీబీఐ విచారించాలని ఆ పిటిషన్ లో తులశమ్మ కోరారు. వివేకానందరెడ్డి కుమార్తె వైఎస్ సునీతారెడ్డిని, ఆమె భర్త రాజశేఖర్ రెడ్డిని, వివేకానందరెడ్డి బావమరిది శివప్రకాష్, బీటెక్ రవి, కొమ్మా పరమేశ్వర్, రాజేశ్వర్ రెడ్డి, నీరుగట్టు ప్రసాద్ ను సీబీఐ ప్రశ్నించేలా ఆదేశించాలని కోర్టును తులశమ్మ కోరారు. దీనిపై పిటిషనర్ తులశమ్మ తరఫున హైకోర్టు లాయర్లు వాదనలు వినిపించారు. పూర్తి వివరాలతో తులశమ్మ వాంగ్మూలం నమోదు చేయాలని ఆదేశిస్తూ.. తదుపరి విచారణను ఆగస్టు 30కి కోర్టు వాయిదా వేసిందివివేకా హత్య కేసుకు సంబంధించి శివశంకర్ రెడ్డి రిమాండ్ ఖైదీగా జైల్లో ఉన్నారు. బెయిల్ కోసం ఆయన పిటిషన్ వేస్తే కోర్టు తిరస్కరించిన విషయం తెలిసిందే. అయితే.. దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి బెయిల్ పిటిషన్ విచారణ సమయంలో కీలక పరిణామం చోటు చేసుకొంది. బెయిల్ పిటిషన్ విచారణ జరిగేటప్పుడు తనను ప్రతివాదిగా చేర్చుకొని తన వాదనలు వినాలని.. ఈ విషయమై సమగ్ర వివరాలతో పిటిషన్ దాఖలు చేస్తామని సునీతారెడ్డి ప్రకటించారు. ఈ మేరకు మే 2న ఏపీ హైకోర్టులో దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి వ్యాజ్యంలో తనను ప్రతివాదిగా చేర్చాలని సునీతారెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. అయితే.. దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి భార్య తులశమ్మ వైఎస్ సునీత సహా మరో ముగ్గురిపై కేసు దాఖలు చేయడం మరో కొత్త ట్విస్ట్ చోటుచేసుకుంది. వివేకా హత్య కేసులో దేవిరెడ్డి శంకర్ రెడ్డిని గత ఏడాది నవంబర్ 17న సీబీఐ అధికారులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. హైదరాబాద్ లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దేవిరెడ్డి శంకర్ రెడ్డిని సీబీఐ అధికారులు అరెస్ట్ చేశారు. వివేకానందరెడ్డి హత్య కేసులో ఆయన వద్ద డ్రైవర్ గా పనిచేసిన దస్తగిరి సీబీఐకి అప్రూవర్ గా మారి కీలక సమాచారం ఇచ్చాడు. ఈ వాంగ్మూలాన్ని సీబీఐ అధికారులు కోర్టుకు సమర్పించారు. 2019 మార్చి 14న వివేకానందరెడ్డిని ఆయన ఇంట్లోనే హత్యకు గురయ్యారు. ఈ హత్యకు ఆర్థిక లావాదేవీలే కారణమని దస్తగిరి సీబీఐకి ఇచ్చిన వాంగ్మూలంలో పేర్కొన్నాడు. వివేకానందరెడ్డి హత్యపై 2021 ఆగస్టు 30న దస్తగిరి స్టేట్ మెంట్ ఇచ్చాడు. కన్ఫెషన్ స్టేట్ మెంట్ లో దస్తగిరి బడా నేతల పేర్లు ప్రస్తావించాడు. సీఆర్ పీసీ 164(1) సెక్షన్ కింద ప్రొద్దుటూరు కోర్టులో స్టేట్ మెంట్ రికార్డు చేశారు. హత్యలో నలుగురు పాల్గొన్నట్టు కన్ఫెషన్ స్టేట్ మెంట్ లో ఉంది. ఎర్ర గంగిరెడ్డి , సునీల్ యాదవ్, గుజ్జుల ఉమాశంకర్ రెడ్డితో కలిసి వివేకాను హత్య చేసినట్టు దస్తగిరి కన్ఫెషన్ స్టేట్మెంట్ ఇచ్చాడు. వివేకా హత్యకు ఎర్ర గంగిరెడ్డి కుట్రపన్నినట్లు దస్తగిరి పేర్కొన్నాడు. బెంగళూరు ల్యాండ్ వివాదంలో వాటా ఇవ్వకపోవడంపై ఆగ్రహంతో ఎర్ర గంగిరెడ్డి పగ పెంచుకున్నాడని దస్తగిరి చెప్పాడు. 2019 అసెంబ్లీ ఎన్నికలకు ముందే వైఎస్ వివేకానందరెడ్డి హత్య జరిగింది. హత్య సమయంలో సీఎంగా ఉన్న చంద్రబాబు నాయుడు విచారణకు సిట్ ఏర్పాటు చేశారు." వచ్చిన వైసీపీ సర్కార్ కూడా దర్యాప్తు కోసం సిట్ ఏర్పాటు చేసింది. వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితులను తేల్చాలంటూ వివేకానందరెడ్డి కుమార్తె సునీతా రెడ్డి, మాజీ మంత్రి ఆదినారాయణరెడ్డి, టీడీపీ ఎమ్మెల్సీ బీటెక్ రవి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీంతో ఏపీ హైకోర్టు వివేకానందరెడ్డి హత్య కేసు విచారణను సీబీఐకి అప్పగించింది. ఈ ఏడాది మార్చిలో సీబీఐ ఉన్నతాధికారులను కలిసి వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితులను గుర్తించాలని వివేకా కుమార్తె సునీత కోరారు. సునీత ఢిల్లీలో సీబీఐ అధికారులను కలిసి వచ్చిన తర్వాత ఈ కేసు విచారణ మరింత వేగం పుంజుకుంది. కడప కేంద్రంగా సీబీఐ అధికారులు విచారణ కొనసాగించారు. ట్విస్టుల మీద ట్విస్టులు తీసుకుంటున్న వైఎస్ వివేకా హత్య కేసులో నిజాలు ఎప్పటికి బయటకు వస్తాయో.. హత్యకు కుట్ర చేసిన పెద్ద తలకాయల బండారం ఎప్పటికి బయటపడుతుంది? ఇంకా ఎన్నాళ్లకు, ఎన్నేళ్లకు వివేకా హత్య కేసు పూర్తవుతుందనేది ప్రస్తుతం మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది.

# పిఠాపురం ఫ్యాన్ రెక్కలు చెల్లా చెదురు



కాకినాడ, జూన్ 2, కాకినాడ జిల్లాలోని పిఠాపురం వైసీపీలో కొత్త సెగలు రేగుతున్నాయి. ఎంపీ వంగాగీత, ఎమ్మెల్యే పెండెం దొరబాబు మధ్య రాజకీయం రసవత్తరంగా మారుతోంది. ఇద్దరూ పిఠాపురం కేంద్రంగా పొలిటికల్ ఎత్తుగడలు వేస్తున్నారు. రోజులు గడిచేకొద్దీ అవి కాకరేపుతున్నాయి. ఎంపీ, ఎమ్మెల్యేలు వేసే ఎత్తుగడలు.. రాజకీయ వ్యూహాలు ఆసక్తిగా మారుతున్నాయి. వంగా గీత కాకినాడ వైసీపీ ఎంపీగా ఉన్నారు. అంతకుముందు టీడీపీ తరఫున జడ్పీ ఛైర్‌పర్సన్‌గా.. రాజ్యసభ సభ్యురాలిగా పని చేశారు. వంగా గీత సొంత నియోజకవర్గం పిఠాపురం. కాకినాడ పార్లమెంట్ పరిధిలోనే ఉంటుంది. 2009లో పీఆర్పీ తరఫున పిఠాపురం నుంచి ఆమె ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ తర్వాత జరిగిన పరిణామాలతో కాంగ్రెస్‌లో కొనసాగారు. 2019 ఎన్నికల వరకు సైలెంట్‌గా ఉన్న ఆమెకు.. అప్పటి వరకు కాకినాడ వైసీపీ ఎంపీ అభ్యర్థిగా ఉన్న చెలమలశెట్టి సునీల్ టీడీపీలోకి వెళ్లిపోవడంతో రాజకీయంగా కలిసి వచ్చింది. వైసీపీ నుంచి ఎంపీగా పోటీ చేయడం గెలవడం చకచకా జరిగిపోయింది. పెండెం దొరబాబు 2004లో బీజేపీ నుంచి పిఠాపురం ఎమ్మెల్యేగా గెలిచారు. తర్వాత వైసీపీలో చేరిపోయారు. 2014 ఎన్నికల్లో ఓడినా.. 2019లో గెలిచారు. వంగా గీత, దొరబాబు ఇద్దరూ ఒకే సామాజికవర్గం. ప్రస్తుతం ఒకే పార్టీ. అయినప్పటికీ ఇద్దరికీ అస్సలు పడదు. ఇటీవల కాలంలో పిఠాపురంపై ఎక్కువ శ్రద్ధ పెడుతున్నారు వంగా గీత. ఇది ఎమ్మెల్యే దొరబాబుకు చిర్రెత్తుకు వస్తోందట. నియోజకవర్గంలో ఎవరి గ్రూప్ వారిదే. పార్టీ నాయకులు ఒకరితో సఖ్యతగా ఉంటే మరొకరికి శత్రువు కావడం ఖాయం అనే చర్చ ఉంది. పార్టీ ఒక్కటే అయినా వర్గాలు వేర్వేరుతన పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గంలో ఎంపీగా పర్యటిస్తే తప్పేంటి అనేది గీత వేస్తున్న ప్రశ్న. కానీ, ఎంపీ, ఎమ్మెల్యేలు కలిసి పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనడానికి ఇష్టపడటం లేదు. ఒకవేళ తప్పని పరిస్థితుల్లో హాజరైనా నోటితో నవ్వుకుని నొసటితో వెక్కిరించుకుంటున్న పరిస్థితి ఉంది. ఒకే పనికి చెరొక ఆర్డర్ ఇస్తుండటంతో అధికారులు సైతం తల పట్టుకుంటున్నారట. ఏదైనా ఉంటే మీరూ మీరూ తెల్చుకోవాలి కానీ.. మధ్యలో మమ్మల్ని డోలక్ వాయించినట్టు వాయిస్తే ఎలా మహాప్రభో అని గగ్గోలు పెడుతున్నారట అధికారులు. వైపీపీ కేడర్‌కి సైతం చుక్కలు కనిపిస్తున్నాయట. నియోజకవర్గానికి ఎమ్మెల్యేనే బాస్ అని పార్టీ స్పష్టం చేసిందని.. మధ్యలో ఈ గూడు పుఠాణీ ఏంటన్నది ఎమ్మెల్యే దొరబాబు వాదన. అయితే వైసీపీలో చేరినప్పుడే అసెంబ్లీకి పోటీ చేయాలని వంగా గీత చూశారట. సామాజిక సమీకరణాల వల్ల ఆమెను కాకినాడ ఎంపీగా పోటీ చేయించింది పార్టీ. చెలమలశెట్టి సునీల్ తిరిగి వైసీపీలోకి రావడవంతో.. వంగా గీత పిఠాపురం అసెంబ్లీ సీటుపై కన్నేసినట్టు చెవులు కొరుక్కుంటున్నారు. వైసీపీలో మొదటి నుంచి ఉన్న తమను కాదని వేరెవరికో ఎలా టికెట్ ఇస్తారని దొరబాబు వర్గం కౌంటర్ ఇస్తోందట. ఈ క్రమంలోనే ఎంపీ దగ్గరకు వెళ్లిన వారికి ఎమ్మెల్యే దగ్గర పనులు కావని.. ఆయనకి టచ్‌లో ఉంటే ఆమె దగ్గర నోఎంట్రీ అని జోకులు పేలుతున్నాయి. స్థానిక ప్రజాప్రతినిధులు, ద్వితీయశ్రేణి నేతలు సైతం ఇరువురు నేతల వ్యవహార శైలికి నొచ్చుకుంటున్నారట. ఎవరికి వారు తమ ఆధిపత్యం కోసం తమని బలి చేస్తున్నారని గగ్గోలు పెడుతున్నారట. ఈ విషయం పార్టీ పెద్దలు దృష్టికి తీసుకుని వెళ్లాలని ప్రయత్నం చేసినా అవి ఆచరణలోకి రాలేదట.. ఈ లోపు రోజు రోజుకి నియోజకవర్గం ఫ్యాన్ పార్టీ లీడర్లకి హీట్ పెరిగిపోతోంది. మరి.. ఈ ఆధిపత్యపోరులో ఎవరు పైచెయ్యి సాధిస్తారో చూడాలి.

## జూలైలో వైసీపీ భారీ ప్లీనరి

గుంటూరు, జూన్ 2, ఏపీలో అధికార పార్టీ వైసీపీ ప్లీనరీ సమావేశాలకు రంగం సిద్ధం అవుతోంది. జూలై 8, 9 తేదీల్లో పార్టీ ప్లీనరీని భారీ ఎత్తున నిర్వహించేలా వైసీపీ కసరత్తు చేస్తోంది. ఈ మేరకు పార్టీ ప్లీనరీని నిర్వహించాలని సీఎం జగన్ వైసీపీ నేతలకు ఆదేశాలు జారీ చేశారు. ఇంకా నెలరోజులు మాత్రమే సమయం ఉండటంతో వైసీపీ ప్లీనరీనిఎక్కడ నిర్వహించాలి అనే విషయంపై వైసీపీ నేతలు సమాలోచనలు చేస్తున్నారు. పార్టీ ప్రారంభించి పదేళ్లు పూర్తికావడం, సీఎంగా జగన్ మూడేళ్ల పదవీ కాలాన్ని పూర్తి చేసుకోవడం వంటి కీలక పరిణామాల నేపథ్యంలో ఈ దఫా పార్టీ ప్లీనరీని ఘనంగా నిర్వహించే దిశగా పార్టీ కసరత్తులు మొదలుపెట్టింది. అయితే కృష్ణా, గుంటూరు జిల్లాల మధ్యలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ సమీపంలో ప్లీనరీని నిర్వహించేందుకు వైసీపీ అధిష్టానం సన్నాహాలు చేస్తోంది.

## నేడు ప్రపంచ సైకిల్ దినోత్సవం

ప్రపంచ సైకిల్ దినోత్సవాన్ని ప్రతియేటా జూన్ 3న ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారు. సైకిల్ వాడకం వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజల్లో అవగాహన కలిగించడానికి ఈ దినోత్సవం జరుపుకుంటారు. ప్రపంచ సైకిల్ దినోత్సవం కోసం 2016వ సంవత్సరం నుంచి ప్రపంచ సైక్లింగ్ అలయెన్స్ (డబ్ల్యూసీఏ), ఐరోపా సైక్లిస్ట్ సమాఖ్య (ఈసీఎఫ్)లు ఐక్యరాజ్య సమితిని విజ్ఞప్తి చేశాయి. 2018, ఏప్రిల్ 12న న్యూయార్క్‌లో 193 దేశాలు పాల్గొన్న ఐక్యరాజ్య సమితి 72వ సాధారణ సదస్సులో ఈ తీర్మానాన్ని ఆమోదించబడింది. ప్రపంచ సైకిల్ దినోత్సవం ప్రతిపాదనను ఐక్యరాజ్య సమితికి అందించేందుకు యునైటెడ్ స్టేట్స్ కి చెందిన ప్రొఫెసర్ లెస్జెక్ సిబిల్స్కి తన సోషియాలజీ తరగతితో కలిసి ఈ దినోత్సవ ప్రచారానికి శ్రీకారం చుట్టాడు. దీనికి తుర్కమేనిస్తాన్ దేశంతోసహా 56 దేశాలు మద్దతు ఇచ్చాయి. ఐక్యరాజ్య సమితి లోగోలోని నీలం, తెలుపు రంగులతో ప్రపంచ సైకిల్ దినోత్సవ లోగోని ఐజాక్ ఫెల్డ్ రూపొందించాడు. ప్రొఫెసర్ జాన్ ఇ. స్వాన్సన్ యానిమేషన్ చేసాడు. ఇది ప్రపంచవ్యాప్తంగా వివిధ రకాల సైకిలిస్టులను సూచిస్తుంది. టైప్ 1, టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి ఆరోగ్యకరమైన జీవనశైలిని అందించడానికి ప్రపంచ సైకిల్ దినోత్సవం కృషిచేస్తోంది. సైక్లింగ్ కావల్సిన ఉత్తమ పద్ధతులను, సరైన మార్గాలను అవలంబించేలా సభ్య దేశాలను ప్రోత్సహిస్తోంది. రహదారి భద్రతను మెరుగుపరచడానికి, పాదచారుల భద్రతను కాపాడటానికి సైకిల్ వాడకాన్ని ప్రోత్సహిస్తోంది. ఈ దినోత్సవం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ స్వచ్ఛంద సంస్థలు సైకిల్ ర్యాలీ నిర్వహిస్తూ సైకిల్ వాడకంపై, సైక్లింగ్ చేయడంవల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజల్లో అవగాహన కలిగిస్తాయి. 1: బరువు తగ్గడంలో సహాయాలు: సైక్లింగ్ ఉత్తమ కార్డియో వ్యాయామం, ఓర్పు అభివృద్ధికి మంచిది. ఇది హృదయ స్పందన రేటును పెంచుతుంది మరియు బరువు తగ్గడానికి సహాయపడే క్వాడ్రిసెప్స్, హామ్ స్ట్రింగ్స్, గ్లూట్స్ వంటి కండరాల పెద్ద సమూహంలో సమర్థవంతంగా పనిచేస్తుంది. వంపుతిరిగిన ఉపరితలంపై సైక్లింగ్ ఉదర కండరాలను లక్ష్యంగా చేసుకుంటుంది మరియు బొడ్డు కొవ్వు తగ్గడానికి కూడా సహాయపడుతుంది.

2: గుండె ఆరోగ్యానికి మంచిది: రెగ్యులర్ సైక్లింగ్ గుండె, ఉపిరితిత్తుల పనితీరును మెరుగుపరుస్తుంది మరియు ప్రసరణ ప్రక్రియను సున్నితంగా చేస్తుంది, హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. సైక్లింగ్ గుండె కండరాలను బలపరుస్తుంది, విశ్రాంతి పల్స్ తగ్గిస్తుంది. రక్తంలో కొవ్వు స్థాయిలను తగ్గిస్తుంది.

3: భంగిమను మెరుగుపరుస్తుంది: సైక్లింగ్ శరీర భంగిమను మెరుగుపరచడంలో సహాయపడుతుంది, ఎందుకంటే సైక్లిస్ట్ బైక్ నిటారుగా ఉంచడానికి వారి శరీరాన్ని స్థిరీకరించాలి. ఇది వయస్సుతో తగ్గుతున్న సమతుల్యత మరియు సమన్వయంపై కూడా పనిచేస్తుంది.

4: ఒత్తిడిని తగ్గిస్తుంది: శరీరంలో కార్టిసాల్ స్థాయిని తగ్గించడంలో సైక్లింగ్ ప్రభావవంతంగా ఉంటుంది. అందువల్ల, ఈ కార్యాచరణను గొప్ప ఒత్తిడి బస్టర్గా పేర్కొనవచ్చు. అలా కాకుండా, సైక్లింగ్ సిరోటోనిన్ పెరుగుదలకు మద్దతు ఇస్తుంది, ఇది నిద్రను మెరుగుపరుస్తుంది. 5: తక్కువ వాయు కాలుష్యం: మంచి ఆరోగ్యానికి స్వచ్ఛమైన గాలి నాణ్యత చాలా ముఖ్యమైంది. మీరు మీ మోటారుబైక్ లేదా కారును ఉపయోగించకుండా, మీ పనికి లేదా స్థానిక కిరాణా దుకాణానికి సైక్లింగ్ చేయడం ద్వారా హరిత వాతావరణానికి దోహదం చేయవచ్చు. ప్రపంచ సైకిల్ దినోత్సవం 2021 న, సైక్లింగ్ కోసం హెల్మెట్ ధరించడం, మీ సైకిల్ కోసం వెనుక మరియు ముందు ఎల్ ఈ డి లైట్ల వాడకం వంటి భద్రతా నియమాలను తెలుసుకోవడానికి ప్రయత్నించండి. కరోనావైరస్ పరిస్థితిలో, సామాజిక దూర నిబంధనల ప్రకారం సైక్లింగ్ చేయాలి మరియు సుదూర ప్రయాణాలకు దూరంగా ఉండాలి. అలాగే, సైక్లింగ్ పూర్తయ్యే ముందు, తరువాత చేతి తొడుగులు, హెల్మెట్లను సరిగా శుభ్రపరచుకోవాలి

# బ్లాక్ లిస్ట్ లో ఉన్న కంపెనీకి బాధ్యతలు

విజయవాడ, జూన్ 2, ఏపీ ప్రభుత్వ దుర్నీతి మరోసారి బట్టబయలైంది. విజయవాడ దుర్గ గుడి సెక్యూరిటీ టెండర్ ను సెక్యూరిటీ నిర్వహణలో ఘోరంగా విఫలమైన బ్లాక్ లిస్ట్ లో ఉన్న ఏరిఖిల్ సంస్థ దక్కించుకుంది.తెలంగాణలోని ప్రతిష్టాత్మక వరంగల్ ఎంజిఎం ఆసుపత్రి సెక్యూరిటీ నిర్వహణలో ఘోరంగా విఫలమైన ఏజిల్ బ్లాక్ లిస్ట్ లో చేరింది.వరంగల్ ఎంజీఎంలో ఎలుకల దాడి చేసిన ఘటనలో ఓ రోగి మృతి చెందాడు. అప్పట్లో ఈ ఘటన తెలంగాణ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఘటనకు బాధ్యులైన అధికారులు, సెక్యూరిటీ సంస్థపై చర్యలకు ఉపక్రమించారు. అప్పటికి ఎంజీఎం సెక్యూరిటీ సంస్థ అయిన ఏజిల్ ను బ్లాక్ లిస్ట్ లో పెడుతూ ఎంజీఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆదేశాలు జారీ చేశారు. అటువంటి సంస్థకు దుర్గగుడి సెక్యూరిటీ టెండర్ కట్టబెట్టడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏపీలో అదీ విజయవాడలో మానసిక వికలాంగురాలిపై సామూహిక అత్యాచారం జరిగిన ప్రభుత్వ ఆసుపత్రి సెక్యూరిటీ వైఫల్యం కూడా ఏజిల్ దే.ఏరి కోరి విఫల సంస్థకు సెక్యూరిటీ టెండర్ కట్టబెట్టిన ప్రభుత్వ తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అసలు బ్లాక్ లిస్ట్ లో ఉన్న సంస్థ దుర్గగుడి సెక్యూరిటీకి టెండర్ ఎలా వేసిందని, అటువంటి సంస్థకు టెండర్ ఎలా కట్టబెడతారని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్రంలోనే అత్యంత ప్రాముఖ్యత కలిగిన ఆలయాలలో ఒకటైన దుర్గ గుడి సెక్యూరిటీ బాధ్యతలు అప్పగించడం దారుణమని, వెంటనే ఆ టెండర్ ను రద్దు చేయాలని డిమాండ్ వెల్లువెత్తుతోంది. బ్లాక్ లిస్ట్ లో ఉన్న ఏజిల్ కు దుర్గగుడి సెక్యూరిటీ టెండర్ కట్టబెట్టిన విషయం ఆర్టీఐ సమాచాచం ఆధారంగా బయటపడింది. బ్లక్ లిస్ట్ లో ఉన్న సంస్థకు కాంట్రాక్టు కట్టబెట్టడం అదీ అత్యంత ప్రతిష్టాత్మకమైన, నిత్యం భక్తుల రద్దీతో కిక్కిరిసి ఉండే దుర్గ గుడి సెక్యూరిటీ అప్పగించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అర్హత లేకపోయినా నిబంధనలను పక్కన పెట్టి మరీ దుర్గగుడి సెక్యూరిటీ టెండర్ ను ఏజిల్ సంస్థకు కట్టబెట్టారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయంపై దుర్గ గుడి అధికారుల తీరుపైనా అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. విజయవాడ దుర్గగుడిలో సెక్యూరిటీ టెండర్లను ఫిబ్రవరిలో నిర్వహించగా మూడు సంస్థలు టెండర్లు దాఖలు చేశాయి. వాటిలో అత్యధిక టర్నోవర్ ఉన్న ఏజిల్ సంస్థకు సెక్యూరిటీ టెండర్ ఇచ్చారు. అయితే దుర్గగుడి సెక్యూరిటీ టెండర్లకు సంబంధించి అత్యధిక టర్నోవర్ నిబంధనపై అప్పట్లోనే విమర్శలు వెల్లువెత్తాయి. టర్నోవర్ ఉన్నంత మాత్రాన బ్లాక్ లిస్ట్ లో ఉన్న ఏజిల్ కు సెక్యూరిటీ టెండర్ కట్టబెట్టడమేమిటని జనం ప్రశ్నిస్తున్నారు.

# ముందుకు సాగని అలుగు నిర్మాణం

కర్నూలు, జూన్ 2, సీమ ప్రజల గుండె చప్పుడు.. ప్రజల హృదయ స్పందన..సిద్దేశ్వరం అలుగు ప్రాజెక్టు. అలుగు నిర్మాణం వలన కరువు సీమ దాహార్తి తీరడమే గాక సాగునీరు లభిస్తుంది. అలుగు నిర్మాణం వలన రాయలసీమ సామాజికంగా, ఆర్థికంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందన్నది సీమ వాసుల అభిప్రాయం.సీమ ప్రజల గుండె చప్పుడు.. ప్రజల హృదయ స్పందన..సిద్దేశ్వరం అలుగు. అలుగు నిర్మాణం వలన కరువు సీమ దాహార్తి తీరడమే గాక సాగునీరు లభిస్తుంది. అలుగు నిర్మాణం వలన రాయలసీమ సామాజికంగా, ఆర్థికంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందన్నది సీమ వాసుల అభిప్రాయం. అత్యంత ప్రాధాన్యత కలిగిన రాయలసీమ జీవనాడిగా పేర్కొన్న సిద్దేశ్వరం అలుగు నిర్మాణం మరొకసారి ఉద్రిక్తతలకు తావిస్తోంది. నేడు రాయలసీమ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో సిద్దేశ్వరం అలుగు నిర్మాణానికి వేలాది మంది రైతులు పార్టీలకతీతంగా నిర్మాణం కోసం నడుం బిగించారు. అడుగడుగునా పోలీసులు ఆంక్షలు పెట్టినప్పటికీ ఎదుర్కొని వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు.సరిగ్గా ఆరేళ్ల క్రితం?. అంటే మే 31, 2016లో సిద్దేశ్వరం అలుగు నిర్మాణం కోసం రాయలసీమ జలసాధన సమితి చేపట్టిన శంకుస్థాపన కార్యక్రమం అత్యంత వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. వేలాది మంది రైతులు కాలినడకన వెళ్లి శంకుస్థాపన చేపట్టారు. ఎక్కడికక్కడ రైతులను అరెస్టు చేసినప్పటికీ శంకుస్థాపన కార్యక్రమం మాత్రం చేయగలిగారు. సరిగ్గా ఆరేళ్ల క్రితం అంటే నేడు మరోసారి నిర్మాణం చేపట్టేందుకు వేలాది మంది రైతులు నడుంబిగించారు. సిద్దేశ్వరం అలుగు పరిసర ప్రాంతాలలో పోలీసులు 144 సెక్షన్ విధించారు. అయినప్పటికీ కూడా రైతులు ముందుకు వెళ్లాలని నిర్ణయించుకున్నారు. సిద్దేశ్వరం అలుగు నిర్మించాలని రాయలసీమ జలసాధన సమితి ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నది.. సీమ జిల్లాలకు సాగు, తాగునీరు పుష్కలంగా లభిస్తుంది. ఈ ప్రాజెక్టును విస్మరించడంతో రైతులే స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. తమ శ్రమ దానంతో , సొంత ఖర్చుతో తమ ప్రాజెక్టులను తామే నిర్మించకుంటామని శపథం చేశారు.రాయలసీమ జలసాధన సమితి అధ్యక్షుడు బొజ్జ దశరథరామిరెడ్డి ఇప్పటికే ఈ ప్రాజెక్టు వల్ల లబ్ధి పొందే ప్రాంతాలన్నీ తిరిగి రైతులను చైతన్యం చేశారు. ప్రాజెక్టు నిర్మాణానికి భారతీయ జనతాపార్టీ కూడా సుముఖత వ్యక్తం చేసిన నేపథ్యంలో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఎలాంటి ప్రకటన చేయలేదు. టిడిపి కూడా అదే పరిస్థితిలో ఉంది. పార్టీలకతీతంగా ప్రాజెక్టును తామే నిర్మించుకుంటామని ఎవరు అడ్డు చెప్పవద్దు అని కోరుతున్నారు. రాయలసీమ జిల్లాలకు చెందిన ముఖ్యమంత్రి జగన్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సిద్దేశ్వరం అలుగు పై దృష్టి సారించాలని కోరారు. సిద్దేశ్వర మీదుగానే ప్రస్తుతం జాతీయ రహదారి నిర్మాణం జరగబోతోందని ఈ ప్రాంతంలో వంతెనకు కూడా నిర్మించాల్సి ఉంది. దీంతో పనిలో పనిగా అలుగు నిర్మాణం చేయడం చాలా ఈజీ అని, పాలకులు దృష్టి సారించాలని డిమాండ్ చేస్తున్నారు.

# కుటుంబ కలహాలతో ఎస్సై భార్య ఆత్మహత్య..!

నెల్లూరు కుటుంబ కలహాలతో రైల్వే ఎస్సై భార్య అనుమానాస్పదంగా మృతి చెందింది.. ఈ ఘటన నెల్లూరు జిల్లాలో చోటుచేసుకుంది. ఇక వివరాల్లోకి వెళ్తే.. కోనసీమ జిల్లా మలికిపురం మండలం తూర్పుపాలేనికి చెందిన చిక్కా నరసింహారావుకు తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం పోతవరానికి చెందిన దుర్గాభవాని(29)తో పదేళ్ల కిందట వివాహమైంది.వీరికి ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు.ఐతే మంగళవారం ఇద్దరి మధ్య వివాదం జరిగింది. ఈ క్రమంలో మనస్తాపంతో దుర్గాభవాని ఆత్మహత్య చేసుకుందని ఆమె భర్త నరసింహారావు చెబుతున్నాడు.. కానీ దుర్గాభవానిది ఆత్మహత్య కాదని హత్యేనని ఆమె పుట్టింటివారు ఆరోపిస్తున్నారు. అదనపు కట్నం కోసం దుర్గాభవానిని కొంతకాలం నుంచి అత్తమామలు వేధిస్తున్నారని, తట్టుకోలేక గతంలో రెండుసార్లు ఆత్మహత్యకు ప్రయత్నించిందన్నారు. అంతేకాకుండా చనిపోయే ముందు రోజు వీడియో కాల్‌లో మాట్లాడిందని ఏడుస్తూ చెప్పారు...!!

# జనరంజకంగా జగనన్న పాలన ....



రాయచోటి రాయచోటి రూరల్ మండలం చెన్నముక్కపల్లె గ్రామంలో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి అడుగడుగునా జనం నీరాజనాలు పట్టారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగనన్న పాలన జనరంజకంగా సాగుతోందని వైఎస్ఆర్ సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బుధవారం రాయచోటి రూరల్ మండలం చెన్నముక్కపల్లె గ్రామ పరిధిలోని కుమ్మరమిట్ట , కుమ్మరవీధి, దేడ్ లాక్ మసీదు, సాయిబాబా నగర్, ఎర్రమసీదు వీధి,జె పి నగర్, జెండా వీధి, శ్యామల వారిపల్లె ప్రాంతాలలో స్థానిక నాయకులు, అధికారులుతో కలసి శ్రీకాంత్ రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 7 గంటలనుంచి సాయంత్రం పొద్దుపోయేవరకు ప్రజలతో శ్రీకాంత్ రెడ్డి మమేకమై ప్రజా సనస్యలుపై ఆరా తీశారు. ఈ

**అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాలు...**
**ప్రతి ఇంటినీ సందర్శిస్తూ..ప్రభుత్వ పథకాల లబ్ధి..ప్రజా సమస్యలపై ఆరా తీస్తూ ప్రజలతో మమేకమైన శ్రీకాంత్ రెడ్డి**

సందర్భంగా ప్రతి ఇంటినీ సందర్శించి సీఎం జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేరుగా అర్హులైన లబ్దిదారులకు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. సాంకేతిక కారణాల వల్ల సంక్షేమ పథకాలు అందడం లేదని ఎంఎల్ఏ దృష్టికి వచ్చిన సమస్యలను తక్షణం అధికారులుతో చర్చించి వాటి పరిష్కారానికి కృషిచేస్తూ వచ్చారు.సంక్షేమ పథకాల అమలు, ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి ఇంటి ముంగిటకు వచ్చిన ప్రజా నాయకుడు, స్థానిక ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డికి అభిమానంతో జనం నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా అన్ని వీధులలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలును చేపడతామన్నారు. రహదారులకు అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలును తొలగించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చూడాలని విద్యుత్ శాఖ అధికారులును ఆదేశించారు. ఎర్రమసీదు ప్రాంతంలోని మిట్ట ప్రాంతంలో అదనపు త్రాగునీటి పైపు లైన్, అంగన్వాడీ కేంద్ర ఏర్పాటు చేయిస్తామన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మంచి చేయాలని సీఎం జగన్ విశేష కృషి చేస్తున్నారన్నారు. పార్టీలు, వర్గాలు, మతాలు, కులాలకు అతీతంగా అర్హతే ఆధారంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందిస్తూ ఆదర్శంగా, పారదర్శకంగా పాలన సాగిస్తున్నారన్నారు. జగన్ మూడేళ్ళ పాలనలో ప్రజల సంక్షేమం కోసమే అత్యధికంగా పని చేశారన్నారు...

# అధికారం లేని ప్రతినిధిగా రాజీనామా

విజయవాడ, జూన్ 2 తెలుగుదేశం పార్టీకి సినీ నటి దివ్యవాణి రాజీనామా చేశారు. టీడీపీ అధికార ప్రతినిధిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న దివ్యవాణి(ఆతిలఎజీలజీనితి) పార్టీ అధినేత చంద్రబాబుతో భేటీ అనంతరం ఈ ప్రకటన చేశారు. పార్టీలో తనకు ఎదురైన ఇబ్బందులను చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లానని, విమర్శలు, విశ్లేషణలు చేసిన వారందరికీ ధన్యవాదాలు చెప్పారు. ఒంగోలు వేదికగా జరిగిన మహానాడులో తనకు ఘోర అవమానం జరిగిందని, కనీసం మాట్లాడే అవకాశం కూడా ఇవ్వలేదని దివ్యవాణి ఆరోపించారు. పార్టీకి నిస్వార్థంగా సేవ చేస్తున్నా గుర్తింపే లేదని ఆవేదన చెందారు. ఒక కళాకారుడు స్థాపించిన పార్టీలో కళాకారులకు స్థానం లేకపోవడం తనను తీవ్ర ఆవేదనకు గురి చేసిందని వ్యాఖ్యానించారు. ఇన్ని రోజులు తాను అధికారం లేని అధికార ప్రతినిధిగా పార్టీలో ఉన్నానని వెల్లడించారు. మంగళవారం ఉదయం టీడీపీకి రాజీనామా చేస్తున్నట్లు దివ్యవాణి ట్వీట్ చేశారు. ఇంతవరకు నన్ను ఆదరించిన ప్రతి ఒక్క తెలుగుదేశం కార్యకర్తకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని ఆమె ట్విట్టర్ వేదికగా అభిప్రాయం పంచుకున్నారు. ట్వీట్ చేసిన కొన్ని గంటలకే ఆమె తన రాజీనామా నిర్ణయంపై వెనక్కు తగ్గారు. రాజీనామా చేస్తున్నట్లు పోస్ట్ చేసిన ట్వీట్‌ను ట్విట్టర్ అకౌంట్ నుంచి తొలగించారు. టీడీపీ లీడర్ బచ్చుల అర్జునుడుతో మాట్లాడిన తర్వాత ఆమె తన రాజీనామాపై వెనక్కి తగ్గి ట్వీట్ డిలీట్ చేసినట్లు తెలిసింది. ఫలితంగా దివ్యవాణి టీడీపీలోనే కొనసాగుతారని స్పష్టమైంది. ఈ సమంలో ఆమె చంద్రబాబును కలిశారు. అనంతరం పార్టీకి రాజీనామా చేయడం చర్చనీయాంశంగా మారింది.

# ఏపీలో టీడీపీ, వైసీపీలు ఉండవు

విజయవాడ, జూన్ 2 ఆత్మకూరు ఉప-ఎన్నికల నుంచి టీడీపీ తప్పుకున్న నేపథ్యంలో.. సత్తా చాటేందుకు వైసీపీ, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పోటీ పడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే తాము జనసేన ? బీజేపీ బలపరిచిన అభ్యర్థిని రంగంలోకి దింపుతామని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఇదసమయంలో వైసీపీ ప్రభుత్వం, టీడీపీల మీద తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. 5 లక్షల ఆదాయమున్న దేవాలయాల హక్కు యాజమాన్యాలదే అని స్వయంగా హైకోర్టు ఆర్డర్ ఇచ్చినప్పుడు.. దేవాలయాల ఆస్తులపై ప్రభుత్వానిదే నిర్ణయమని మంత్రి ఎలా అంటున్నారు? అంటూ ప్రశ్నించారు. దేవాలయ మంత్రిని మాట మాటలు చెప్పొద్దని మండిపడ్డ ఆయన.. మసీదులలో మౌజన్లకు డబ్బులు, పాస్టర్లకు డబ్బులు ఇస్తున్నప్పుడు, దేవాలయాలపై ఎందుకు తేడా చూపిస్తున్నారని అడిగారు.దేవాలయాలలో హుండీల లెక్కలు అడిగినట్టు.. ఇతర మతాలను ఎందుకు అడగరంటూ నిలదీశారు. బిజెపీ అధికారంలోకి వస్తే.. చర్చిలు, మసీదుల మాదిరిగా దేవాలయాలను స్వేచ్ఛగా ఉంచుతామని హామీ ఇచ్చారు. గ్రూప్ ? 1 అభ్యర్థుల ఇబ్బందులపై గవర్నర్‌కు లేఖ రాస్తామని హామీ ఇచ్చారు. ఏపీలో పెన్షన్లు, మంత్రులకు జీతాలు ఇవ్వడం తప్ప ప్రభుత్వం ఏం చేస్తోందని మండిపడ్డారు. ఉద్యోగులకు ఒకటో తారీఖు జీతాలు ఇస్తున్నారా? అని ప్రశ్నించిన ఆయన.. ఓట్లు కొనుక్కోవడానికే సీఎం జగన్ డబ్బులిస్తున్నారని చెప్పారు. అభివృద్ధి అంటే ప్రజల సొమ్ము తిరిగి ప్రజలకే పంచి ఓట్లు కొనుక్కోవడమా? అని నిలదీశారు.భూసేకరణ పేరుతో భూముల్ని వైసీపీ నేతలకు కట్టబెడుతున్నారని, అవినీతి యాప్ వైసీపీ నేతల అవినీతితోనే మొదలుపెట్టాలని విష్ణువర్ధన్ పేర్కొన్నారు. ఏపీలో తమ వాటా ఇవ్వలేక కేంద్ర నిధులు వద్దంటున్నారని, కర్నూలు మెడికల్ కళాశాల ఆస్తులను కూడా అమ్మేసే పరిస్థితి తీసుకొచ్చారన్నారు. ఒకరినొకరు తిట్టుకోవడానికి బస్సు యాత్రం, మహానాడు కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. అమలాపురం ఘటనపై సీఎం ఎందుకు నోరు మెదపడం లేదని, ఎమ్మెల్యేల మాటతీరుపై ఎందుకు మాట్లాడటం లేదని అడిగారు. ఇంజనీరుపై చెయ్యి చేసుకున్న ఎమ్మెల్యేపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని గుర్తు చేశారు. ఎస్సీ, ఎస్టీ ఎమ్మెల్యేలకు షాడో ఎమ్మెల్యేలను పెట్టారని.. ఇకపై ఏపీలో టీడీపీ, వైసీపీ కుటుంబ ప్రభుత్వాలు ఉండవు విష్ణువర్ధన్ వెల్లడించారు.

# వైసీపీ అభ్యర్థిగా విక్రమ్ రెడ్డి నామినేషన్

నెల్లూరు జూన్ 2, (న్యూస్ పల్స్)నెల్లూరు జిల్లా ఆత్మకూరు ఉప ఎన్నిక వైసీపీ అభ్యర్థిగా నామినేషన్ వేశారు మేకపాటి విక్రమ్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, బాలినేని శ్రీనివాస్ రెడ్డి. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి పాల్గొన్నారు. మంత్రి మేకపాటి గౌతం రెడ్డి హఠాన్మరణంతో ఆత్మకూరు అసెంబ్లీ స్థానం ఖాళీ అయింది. ఉప ఎన్నికలో వైసీపీ అభ్యర్థిగా మేకపాటి గౌతమ్ రెడ్డిని ఎంపిక చేశారు సీఎం జగన్.బుధవారం తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో బుధవారం సీఎం జగన్‌తో విక్రమ్‌రెడ్డి భేటీ అయ్యారు. ఆత్మకూరు ఉప ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా దివంగత మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి సోదరుడు విక్రమ్ రెడ్డి పోటీ చేయనున్నారు. ఈ భేటీకి మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి హాజరయ్యారు.సీఎం జగన్ చేతుల మీదుగా బీ ఫారం అందుకున్న విక్రమ్‌రెడ్డి ఇవాళ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.మరోవైపు ఆత్మకూరు బరిలో నిలవాలని బీజేపీ నిర్ణయించింది. ఆత్మకూరు ఉప ఎన్నికపై మాకు పూర్తి అవగాహన ఉందన్నారు ఎంపీ జీవీఎల్ నరసింహారావు. జనసేనతో చర్చించిన తర్వాతే పోటీకి సిద్ధం అయ్యామన్నారు. ఆత్మకూరు ఉప ఎన్నిక అభ్యర్థి ఎంపికపై బీజేపీ తుది కసరత్తు చేస్తోంది. రవీంద్రారెడ్డి పేరును పరిశీలిస్తోంది పార్టీ అధినాయకత్వం. ఒకటి రెండు రోజుల్లో ఆత్మకూరు ఉప ఎన్నిక అభ్యర్థిపై అధికార ప్రకటన చేయనుంది బీజేపీ. కాంగ్రెస్ కూడా అభ్యర్థి వేటలో వుంది. టీడీపీ తన పాత సంప్రదాయాన్ని కొనసాగించనుంది. ఆత్మకూరులో ఏకగ్రీవం అనేది జరగకపోవచ్చు. పోటీ అనివార్యం కావడంతో వైసీపీ అభ్యర్థి విక్రమ్ రెడ్డి భారీ మెజారిటీతో గెలిపించేందుకు వైసీపీ మంత్రులు, నేతలు పనిచేస్తున్నారు

# వానల మీదే ఆశలు



హైదరాబాద్, జూన్ 2, (న్యూస్ పల్స్)భారత ఆర్థిక వ్యవస్థ గత ఏడాది 6.6 శాతం సంకోచం నుంచి 2021-22లో 8.7 శాతనికి మెరుగుపడింది. అయితే ఈ సూచీల సంఖ్యలు ఆర్థిక వ్యవస్థలోని మందగమనాన్ని కప్పిపుచ్చుతున్నాయి. మే 31న నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీస్ వెలువరించిన వార్షిక జాతీయ ఆదాయం 2021-22 తాత్కాలిక అంచనాలను గమనిస్తే కొన్ని ఆసక్తికరమైన అంశాలు తెలుస్తాయి. అవేంటంటే.. భారతదేశ వాస్తవ (ద్రవ్యోల్బణం-సర్దుబాటు చేసిన) 2021-22 నాల్గవ త్రైమాసికంలో గత ఏడాదిలో ఉన్న 2.5 శాతం నుంచి 4.1 శాతానికి పెరిగింది. వృద్ధి నెమ్మదిగా ఉండటానికి ప్రధానంగా ఏడాది ప్రారంభంలో ఒమిక్రాన్ వేవ్ లాక్ డౌన్ కారణమని తెలుస్తోంది. అయితే అనేక రంగాలపై ఈ ప్రభావం ఇంకా కొనసాగుతూనే ఉంది. ఈ కాలంలో తయారీ రంగం కూడా తీవ్రంగా ప్రభావితమైందని గణాంకాలు చెబుతున్నాయి.నిర్మాణ రంగం గణనీయంగా మందగించినట్లు కనిపిస్తోంది. త్రైమాసికంలో 2 శాతం మాత్రమే వృద్ధి చెందింది. ాఎతిఇతీనీని వేవ్-ప్రేరిత లాక్‌డౌన్ నిర్మాణ కార్యకలాపాలను ఒక కొలిక్కి తెచ్చి ఉండవచ్చు. రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు ఆర్థిక కార్యకలాపాలను పెంచుతాయి. నిర్మాణాలు పెరగటం వల్ల ఉద్యోగాల సృష్టి జరుగుతుంది. ఈ విభాగం ఉఆఖలో దాదాపు 10 శాతం వాటాను కలిగి ఉంది. దేశంలో దాదాపు 5 కోట్ల మందికి ఉపాధి కల్పిస్తూ ప్రత్యక్ష, పరోక్ష ఉపాధిని కల్పించే అతిపెద్ద రంగంగా రియల్టీ కీలకంగా ఉంది.ద్రవ్యోల్బణం స్థాయిల్లో పెరుగుదల, ఆదాయ వృద్ధిపై అంచనాలు తగ్గించడంతోపాటు, వినియోగదారుల విశ్వాసాన్ని తగ్గించడం, ఉత్పత్తులు, సేవల అమ్మకాలను తగ్గటం జరుగుతోంది. ఈ మందగమనం పెరుగుతున్న నిత్యావసరాలు, ఆకాంక్షలు.. ప్రస్తుతం ప్రజల జీవన వ్యయాలను పెంచుతున్నాయి. మరోపక్క అధిక ఇన్‌పుట్ ఖర్చులు, పడిపోతున్న సరఫరాలు, రూపాయి క్షీణించడం వల్ల వ్యయప్రయాసలకోర్చి దిగుమతులు చేసుకోవటం కష్టతరంగా మారుతోంది. దీని వల్ల అన్ని వస్తువుల రేట్లు అమాంతం పెరుగుతున్నాయి. ప్రజల జేబులకు ఆహారం, ఇంధనం మాత్రమే కాక పెరుగుతున్న ఇతర ఖర్చులు అధిక భారాన్ని మోపుతున్నాయి.

# రక్షణ లేని పురావస్తు శాఖ సంపద

విజయనగరం, జూన్ 2,పురావస్తుశాఖ పరిధిలోని చారిత్రక సంపదకు రక్షణ లేకుండాపోతోంది. సరుబుజ్జిలి మండలం రొట్టవలస గ్రామ దంతపురి కోటగట్టుపై అక్రమ తవ్వకాలు యథేచ్ఛ సాగుతున్నాయి. కోటకు రక్షణగా నలుదిశలా విస్తరించి ఉన్న గట్టును ఇష్టారాజ్యంగా తవ్వేస్తూ ఆనవాళ్లు లేకుండా చేస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు ఏకంగా యంత్రాలు పెట్టి గట్టును తవ్వకం చేసి మట్టిని తరలించుకుపోతున్నారని చెబుతున్నారు. మరికొంతమంది గట్టును తవ్వేసి పొలాలుగా మార్చి వాటిపై పంటలు పండిస్తున్నారు. వీటిని నియంత్రించాల్సిన అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. శ్రీకాకుళం రోడ్(ఆమదాలవలస) రైల్వేస్టేషన్ నుంచి సుమారు 8 కిలోమీటర్లు దూరంలో రొట్టవలస, కొండవలస, పెద్దపాలెం, పాలవలస, రావివలస గ్రామాల మధ్య విస్తరించిన చారిత్రక స్థలం దంతపురి. క్రీ.పూ 261లో అశోకచక్రవర్తి జరిపిన కళింగ యుద్ధ తర్వాత ఈ క్షేత్రం ప్రాచుర్యంలోకి వచ్చింది. చేది వంశానికి రాజైన కళింగ ఖారవేలుని కాలంలో ప్రాముఖ్యత సంతరించుకుంది. కళింగరాజుల రాజధానిగా దంతపురికి విశిష్ట స్థానం ఉంది. శ్రీలంకకు చెందిన మహావంశం అనే బౌద్ధ గ్రంథంలో జంబూద్వీపానికి సప్తనగరాల్లో దంతపురి ప్రముఖమైనదిగా పేర్కొన్నారు. సింహబాహు అనే రాజు సింహపురం పట్టణాన్ని నిర్మించి బుద్ధుని జ్ఞానదంతంపై స్థూపాన్ని నిర్మించడం వల్ల దంతపురిగా వెలసినట్లు ఆధారాలు చెబుతున్నాయి. రాష్ట్ర పురావస్తు శాఖవ ఆధ్వర్యంలో 30 ఏళ్ల క్రితం చేపట్టిన తవ్వకాల్లో దంతపురి ఆనవాళ్లు బయటపడ్డాయి. ఇక్కడి కోటలో 30 అడుగుల ఎత్తయిన ప్రాకారాలు, కోటకు నలుదిక్కులా ద్వారాలు ఉండేవని గుర్తించారు. అప్పట్లో మూడు స్థూపాలు, గుర్తుపట్టలేని పాతతరం విగ్రహాలు, స్నానపు గదులు, నీటిని నిల్వ చేసే జార్లు, ఫ్లవర్ వాజులు, వంటపాత్రలు, దీపాలు, భోజనపు గిన్నెలు, రాతిరుబ్బురోలు, ఎముకతో చేసిన దువ్వెనలు, టెర్రకోట వస్తువులు బయటపడ్డాయి.ఇంతటి చారిత్రక నేపథ్యమున్న ఇక్కడి బౌద్ధస్థూపాలు ఇతర ఆనవాళ్లకు రక్షణ కరువైనా పట్టించుకునే వారే కరువయ్యారు. ఇప్పటికే బుద్ధుడి విగ్రహం ప్లాట్‌ఫాం శిథిలావస్థకు చేరుకుంది. ఎటువంటి ప్రహరీ సౌకర్యం లేకపోవడంతో ఆవరణలోనే మందుబాబులు హల్‌చల్ చేస్తుంటారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి దంతపురి కోటగట్టు ప్రదేశాన్ని రీసర్వే చేసి రక్షణ చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# కమలానికి ఫ్యాన్ మద్దతు

విజయవాడ, జూన్ 2, దావోస్ నుంచి రాగానే ఢిల్లీ వెళ్లి ప్రధానితో భేటీ కావాలని సీఎం జగన్ నిర్ణయించుకున్నారు. ఎప్పుడెళ్లినా ఏం చర్చిస్తున్నారో ఎవరికీ చెప్పడం లేదు. ఎప్పుడూ విడుదల చేసే ఓ ప్రెస్ నోట్‌ను తేదీ మార్చి విడుదల చేస్తూంటారు. ఈ సారి పర్యటన తర్వాత కూడా కొత్త అంశాలేమైనా ఉంటే చేర్చి ప్రెస్ నోట్ విడుదల చేస్తారని ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. కానీ టూర్ వెనుక అంతర్గత ఎజెండా ఏమిటన్నది మాత్రం రాజకీయవర్గాల్లో చర్చనీయాంశమవుతోంది. ప్రస్తుతం దేశంలో రాష్ట్రపతి ఎన్నికల హడావుడి నడుస్తోంది. అడగకపోయినా సరే రానున్న రాష్ట్రపతి ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీ బీజేపీనిలబెట్టే అభ్యర్థికి సంపూర్ణ మద్దతు ప్రకటించేందుకు సీఎం జగన్ వెళ్తున్నారని భావిస్తున్నారు. గతంలో రాష్ట్రపతి ఎన్నికలు జరిగినప్పుడు కూడా జగన్ బీజేపీ అడగకపోయినా ప్రత్యేకంగా ప్రధాని అపాయింట్ మెంట్ తీసుకుని మరీ వెళ్లి తమ మద్దతు ప్రకటించారు. తాను అలా అడగకపోయినా మద్దతిచ్చిన విషయాన్ని ప్రధాని నివాసం ముందు మీడియాకు కూడా చెప్పారు. ఈ నెలలోనే రాష్ట్రపతి ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కావాల్సి ఉన్నందున వెళ్లి భేషరతు మద్దతు ప్రకటించి వస్తారని భావిస్తున్నారు. రాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏకు పూర్తి మెజార్టీ లేదు. వైఎస్ఆర్‌సీపీ మద్దతు అత్యంత కీలకంగా భావిస్తున్నారు. వైఎస్ఆర్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి కూడా ఇదే విషయాన్ని పలుమార్లు చెప్పారు. రాష్ట్రపతి ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. నిజంగానే కీలకం..మరి జగన్ రాష్ట్ర ప్రయోజనాల కోసం ఏమైనా లిస్ట్ ప్రధానికి ఇస్తారో లేదో స్పష్టత లేదు. రాజకీయ ప్రయోజనాల విషయంలో మాత్రం ఆయన పరోక్షంగా తన కోరికలు వెల్లడించే అవకాశం ఉందని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి

# మంత్రి విశ్వరూప్ తనయుడు బెదిరింపులు

అమలాపురం మంత్ఇ విశ్వరూప్ తనయుడు కృష్ణారెడ్డి బెదిరింపుల ఆడియో కలకలం రేపుతున్నాయి. జిల్లా పేరు విషయంలో అమలాపురం అల్లర్లు, విధ్వంసంలో మంత్రి పినిపే విశ్వరూప్ ఇంటికి అందోళనకారులు నిప్పంటించిన విషయం తెలిసిందే. విధ్వంసం కేసుల్లో అమలాపురం రూరల్ ఈదరపల్లి వైసీపీ ఎంపీటీసీ అడపా సత్తిబాబు పై కేసులు నమోదయ్యాయి. జరిగిన సంఘటనకు నాకు సంబంధం లేకపోయినా వైసీపీ లో మరో వర్గం నన్ను ఇరికించారంటూ సత్తిబాబు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో అడపా సత్తిబాబు ను మంత్రి పినిపే విశ్వరూప్ కొడుకు కృష్ణారెడ్డి బెదిరించాడు. నా ఇల్లు అంటిస్తారా మిమ్మల్ని చంపుతా అంటూ వైసీపీ ఎంపీటీసీ ని బెదిరించాడు. అసభ్యపదజాలంతో బూతులు తిడుతూ బెదిరింపు పాల్పడ్డాడు. ఉద్యమంలో పాల్గొన్న వాళ్లంతా తల్లిని పెళ్ళాన్ని అమ్ముకున్నవల్లే అంటూ మంత్రి తనయుడు బూతులు తిట్టాడు.

# నకిలీ ఇంటి పట్టాల కేసులో ఒకరి అరెస్టు

**సీఐ వెంకటేశ్వర్లు**

బద్వేలు నకిలీ ఇంటి పట్టాల కేసులో ఒకరిని అరెస్టు చేసినట్లు బద్వేలు అర్బన్ సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు బద్వేలు మండలం బయనపల్లి గ్రామానికి చెందిన పిల్లి భాస్కర్ అనే వ్యక్తిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు బద్వేలు గోపవరం అట్లూరు బి కోడూరు మండలాల్లో పిల్లి భాస్కర్ అనేక మందికి నకిలీ పట్టాలు తయారుచేయించి ఇచ్చినట్లు విచారణలో తెలిసిందన్నారు అరెస్ట్ చేసిన పిల్లి భాస్కర్ గురువారం కోర్టులో హాజరు పరచగా రిమాండ్కు పంపుతూ కోర్టు ఆదేశాలు ఇచ్చినట్లు సి ఐ తెలిపారు



## కౌతాళంలో ఘనంగా పాలకుర్తి తిక్కరెడ్డి జన్మదిన వేడుకలు



కౌతాళం గురువారం జిల్లా ఉపాధ్యక్షులు చెన్న బసప్ప స్థానిక నివాసంలో మంత్రాలయం నియోజకవర్గ ఇన్ ఛార్జ్ తిక్కరెడ్డి జన్మదిన వేడుకలను అభిమానులు ఘనంగా నిర్వహించారు. జన్మదినసందర్భంగా రైతు సం ఘం జిల్లా కార్యదర్శి వెంకటపతి రాజు మరియు టీడీపీ జిల్లా మైనారిటీ నాయకులు టిప్పుసుల్తాన్ ఆధ్వర్యంలో పాలకుర్తి తిక్కరెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.నాయకులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తిక్క రెడ్డి కి గెలుపు కు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఒకరినొకరు శు భాకాంక్షలు తెలియజేశారు. అభిమానులకు కేక్ అందించారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ రాష్ట్ర నాయకులు రంగస్వామి , బీసీ సెల్ జిల్లా నాయకులు కురుగోడు డా'రాజానంద్ ,కురువ వీరేష్, వెంకట రెడ్డి,ముస్లిం మైనారిటీలకు కార్యదర్శి రహిమాన్,తెలుగు యువత సిద్దు,ఏరిగేరి బసవరాజు,ఉమేష్ గౌడ్,తోవి సోమనాథ, గణేష్,గొట్టయ్య, సునీల్, నాగరాజ్, ఐటీడీపి నాయకులు మంజునాథ్ దని,వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం ఎక్కడ?

ఆంధ్ర రాష్ట్రంలో బి సి ఎస్ సి ఎస్ టి లకు మంత్రుల పదవి ఇచ్చారు గాని ఏ ఒక మంత్రికి కూడా స్వతంత్ర్య ప్రతిపత్తి ప్రాధాన్యత కల్పించలేదు అన్ని మంత్రి పదవులకు కలిపి ఒకే ఒక్కడు సకల మంత్రివర్యులు శ్రీ సజ్జల రామకృష్ణ రెడ్డి గారు వారికి మాత్రమే పవర్ ఇచ్చారు దీన్ని బట్టి చూస్తుంటే ఏ ఒక సమాజానికి విలువ లేదు ఒక రెడ్డి సామాజిక మాత్రమే సర్వం పవర్ ఇచ్చినట్టు ఉన్నది బీసీ ఎస్ సి ఎస్ టి లకు మంత్రి పదవులు ఇచ్చారు గాని బీసీ ఎస్సీ ఎస్ టి లకు మేలు ఏ ఒక్క కార్పొరేషన్ లేకుండా సామాజికవర్గానికి న్యాయం చేసినట్లు అలాగే బి సి ఎస్సీ ఎస్టీల పిల్లలకు జరిగే పెళ్లి వరకు పెళ్లి కానుక గా అంతో ఇంతో ఇచ్చి ఆదుకునేవారు మరి అది ఇప్పుడు ఎక్కడ కాగితపు పులి మాదిరిగా మంత్రి పదవులు ఇచ్చి వారికి ఎలాంటి పవర్ లేకుండా చేయడమే ఇది కాగితపు పులి మాదిరిగానే నిలబడుతుంది

# ఆశా కార్యకర్తల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలి

### కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి

బద్వేలు ఆశ కార్యకర్తల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని ఈరోజు అట్లూరు పి. హెచ్.సి వైద్య అధికారులకు వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా ఏఐటియుసి ఏరియా అధ్యక్షులు జి ఎల్ నరసింహ పట్టణ అధ్యక్షులు ఇర్ల నాగేష్ మాట్లాడుతూ భారతదేశమంతా శిశు సంరక్షణ కై కేంద్ర ఆరోగ్య మిషన్ లో భాగంగా ప్రతి వెయ్యి మంది జనాభాకు ఒక ఆశా కార్యకర్తను వ్యవస్థ ఏర్పాటు చేయడం అందులో భాగంగా గర్భిణీ స్త్రీలను గుర్తించి వారికి ఆరోగ్యానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేయడంతో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు తెలియజేయడం గర్భవతులను నెల నెల ఆసుపత్రులకు తీసుకుపోయి వైద్య పరీక్షలు చేయించడం ప్రసవం అయ్యేంత వరకు వారి యోగక్షేమాలు చూస్తూ ప్రసవించిన తరువాత బాలింతలను నవజాత శిశువులను సంభాషించడం జరుగుతుంది ఇవి కాక లెప్రసి మలేరియా ఎయిడ్స్ క్షయ తదితర దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను సర్వే రూపంలో గుర్తించి గతంలో చేస్తా ఉన్నటువంటి పరిస్థితి ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితి ఒక్కసారి ఆలోచిస్తే ఆశా కార్యకర్తలు అన్ని రకాల సర్వేలు కానీ కరోనా వ్యాపించిన అప్పటినుంచి కరోనా పేషెంట్ లకు వాళ్ల బాధ్యతగా తీసుకొని వారికి తగిన పరీక్షలు కూడా చేయించి నటువంటి



పరిస్థితి రోజు రోజుకి ఆశా కార్యకర్తలకు పని భారం అత్యధికంగా పెరుగుతూ ఉన్న ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారికి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఉంటే వారి గోడును పట్టించుకోకుండా మేము ఇచ్చింది తీసుకోవాలి అని వ్యవహరిస్తుంది వారి చేత వ్యక్తి చాకిరి చేయించుకుంటూ నెలకు పదివేల రూపాయలు ఇస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరం చేసింది ఈరోజు ఆశా కార్యకర్తలు 60 సంవత్సరాలు నిండిన కార్మికులను నిర్దాక్షిణ్యంగా ఇంటికి పంపిస్తా అన్నారు వారికి ఎలాంటి పెన్షన్ బెనిఫిట్స్ గాని ఎలాంటివి కల్పించడం లేదు ఆశా కార్యకర్తలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షల రూపాయలు పెన్షన్ ఐదు వేల రూపాయలు ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని డిమాండ్ చేస్తున్నాం కరోనా ప్రమాదవశాత్తు చనిపోయిన ఆశా కార్మికులకు 50 లక్షల రూపాయలు ఇస్తామని ప్రకటించి ఇంతవరకు కూడా చనిపోయిన ఏ కార్మికులకు కూడా చెల్లించాలని ఆశా కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించి పీఎఫ్ ఈఎస్ఐ లను సౌకర్యాన్ని కల్పించాలని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కరోనా లో పనిచేసిన కార్మికులకు ప్రత్యేక అలవెన్సులు నెలకి 1000 రూపాయల ఆరు నెలల కాలం ఇస్తామని హామీ ఇచ్చి ఆరు నెలల్లో ఒక్క నెల కుడా ఇవ్వలేదని వెంటనే వారికి చెల్లించాలని డిమాండ్ ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు నాగేశ్వరి, రాజగోపాలమ్మ, విజయ, వసంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని, విద్యార్థులకు పర్సనాలిటీ డెవలప్మెంట్,లైఫ్ స్కిల్స్ ఉచిత శిక్షణ

కర్నూలు, సాయి సుబ్బయ్య రవీంద్ర హైస్కూల్ లో జరుగుతున్న పినాక ఉచిత శిక్షణ తరగతులకు ఈ నెల 4,5తేదిలలో చెన్నై నుంచి "రాజారామ్ కొల్లే" గారు వ్యక్తిత్వ వికాస నిపుణులు విచ్చేస్తున్నారు కావున ఇంటర్ పూర్తిచేసిన ఆపై చదువులు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పర్సనాలిటీ డెవలప్మెంట్, లైఫ్ స్కిల్స్ కోచింగ్ నకు మంచి ఉచిత అవకాశం వినియోగించుకోగలరు. ఉచితంగా 4,5వ తేదిలైన శని,ఆదివారాలు క్లాసులతో పాటు మధ్యాహ్నం భోజన సదుపాయం కలదు. అడ్రస్:- సాయి సుబ్బయ్య రవీంద్ర హైస్కూల్, బిషప్ చర్చ్ ఎదురుగా,ప్రతిభ కోచింగ్ సెంటర్ పక్కన, నంద్యాల చెక్ పోస్ట్ దగ్గర, కర్నూలు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్:- 9177764147,6301095744.

## నాడు నేడు తో రూపురేఖలు మారనున్న పాఠశాల

ఓబులవారిపల్లె (జూన్2:ఓబులవారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు నాడు నేడు పథకం ద్వారా రూపురేఖలు మారనున్నాయి ఇందులో భాగంగా , ఒక కోటి ఇరవై లక్షలు రూపాయలతో కొత్తగా నిర్మించబోయే జీ2గదులకు ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్ విప్ కొరముట్ల శ్రీనివాసులు లాంచనంగా శంకుస్థాపన చేశారు ఈసందర్భంగా కొరముట్ల మాట్లాడుతూ తమ ప్రభుత్వం విద్యా ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొంటోందని చెప్పారు ముఖ్యమంత్రి



వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి పిల్లల బంగారు భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాల లను కార్పోరేట్ స్కూళ్ల కు ధీటుగా తీర్చి దిద్దుతున్నారని చెప్పారు గత తెలుగు దేశం ప్రభుత్వ హయంలో విద్య ను వైద్యం ను నిర్లక్ష్యం చేసి ప్రభుత్వ పాఠశాలలను పట్టించు కోడు పోవడం తో అనేక ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లు, స్కూల్లు మూత పడ్డాయని చెబుతారు అసలు చంద్రబాబు కు పేదప్రజల పిల్లలు చదువు కోవడం ఇషం లేదన్నారు దళితులు, బడుగు బలహీన వర్గాల ప్రజల పిల్లల కోసం ఇంగ్లీషును ప్,వేశపెట్టి ఆ వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని కొనియాడారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి సీడీ నాగేంద్ర,సర్పంచ్ జైపాల్ రెడ్డి, ఎంఈఓ, పద్మజ ఎంపీడీఓ,విజయరావు ఎమ్మార్వో ఫీర్ మున్ని,హెడ్ మాస్టర్, స్కూల్ కమిటీ చైర్మన్, మెంబర్లు నాయకులూ కార్యకర్తలు

## అన్యాయం చేస్తే సహించం

మద్దికేర,: స్మశాన స్థలం అన్యా కాంతం విషయంలో టిడిపి కార్యకర్తలకు అన్యాయం చేస్తే సహించమని అధికారులతో గ్రామస్తులు వాగ్దానానికి దిగారు స్మశానం స్థలం కబ్జా అనే వార్త కు సంబంధించిన తహసిల్దార్ నాగభూషణం ఆదేశాల మేరకు మండల సర్వేయర్ సుధాకర్ వీఆర్వో రషీద్ స్మశాన స్థలాన్ని కొలతలు వేయడానికి వెళ్లారు అయితే స్మశాననికి సంబంధించిన 4 సర్వే నెంబర్లను కొలతలు వేయకుండా రెవెన్యూ అధికారులు కేవలం ఒకే సర్వే నెంబర్ కు కొలతలు వేయడంతో గ్రామానికి చెందిన టిడిపి శ్రేణులు అధికారులతో వాగ్దానానికి దిగారు కొలతలు వేస్తే అన్ని వేయాలని మాపై కక్ష కట్టి ఒక సర్వే నంబర్ లో కొలతలు వేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు ఈ విషయంపై రెవెన్యూ అధికారులను వివరణ కోరగా స్మశాన స్థలం 1002 సర్వేనెంబర్ లో ఉందని మొత్తం కొలతలు వేయడం సాధ్యం కాదని వివరించారు

## ఆకట్టుకుంటోన్న 'బ్రహ్మాస్త్ర' ట్రైలర్ గ్లింప్స్.. టెర్రిఫిక్ లుక్ లో కింగ్ నాగ్..!




బాలీవుడ్ నుంచి ఈ ఏడాది రాబోతున్న ప్రతిష్టాత్మక భారీ చిత్రం "బ్రహ్మాస్త్ర". తెలుగులో 'బ్రహ్మాస్త్రం' అనే టైటిల్ తో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఇందులో రణబీర్ కపూర్ - అలియా భట్ - అమితాబ్ బచ్చన్ - మౌనీరాయ్ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ సోషియో ఫాంటసీ అడ్వెంచర్ మూవీలో కింగ్ అక్కినేని నాగార్జున కీలక పాత్రలో కనిపించనున్నారు.బాలీవుడ్ డైరెక్టర్ అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 'బ్రహ్మాస్త్ర' సినిమాని మూడు భాగాలుగా ప్లాన్ చేశారు. ఫస్ట్ పార్ట్ ని "బ్రహ్మాస్త్ర: శివ" పేరుతో 2022 సెప్టెంబర్ 9న విడుదల చేయబోతున్నారు. రిలీజ్ కు 100 రోజులున్న నేపథ్యంలో మేకర్స్ ప్రమోషన్స్ మొదలుపెట్టారు. ఇందులో భాగంగా రణబీర్ కపూర్ మరియు అయాన్ ముఖర్జీతో పాటుగా ఎస్ఎస్ రాజమౌళి మంగళవారం వైజాగ్ లో సందడి చేశారు.ఈ సందర్భంగా 'బ్రహ్మాస్త్ర' ట్రైలర్ లాంచ్ తేదీని వెల్లడించడానికి మేకర్స్ ఒక గ్లింప్స్ ని ఆవిష్కరించారు. 35 సెకండ్ల పాటు ఉన్న ఈ వీడియోలో విజువల్స్ నిజంగా అద్భుతంగా ఉన్నాయి. ఇప్పటి వరకు రణబీర్ - అలియా లుక్ లను మాత్రమే రిలీజ్ చేయగా.. ఈ గ్లింప్స్ లో అమితాబ్ - నాగార్జున మరియు మౌని రాయ్ వంటి ఇతర ప్రధాన తారాగణాన్ని చూపించారు.నాగ్ ఇందులో సరికొత్త లుక్ లో ఇంటెన్స్ గా కనిపించారు. అతని కళ్ళలో స్పార్క్ రావడాన్ని బట్టి చూస్తే అతీంద్రియ శక్తులు కలిగివున్న పాత్రను నాగార్జున పోషిస్తున్నారని తెలుస్తుంది. 2003 తర్వాత హిందీ సినిమాలకు దూరంగా ఉన్న కింగ్.. ఇప్పుడు 'బ్రహ్మాస్త్ర' సినిమాలో ఇంతకుముందెన్నడు నటించని రోల్ తో రీ ఎంట్రీ ఇస్తున్నారని అర్థం అవుతుంది. ఈ సినిమాలో విజువల్ ఎఫెక్ట్స్ హాలీవుడ్ ప్రమాణాలతో సమానంగా ఉండబోతున్నాయని ట్రైలర్ గ్లింప్స్ ని బట్టి చెప్పవచ్చు. 'ఇక ఆట మొదలు..' అనే వాయిస్ ఓవర్ తో ఈ వీడియోని ముగించారు. ఇది ట్రైలర్ మీద ఆసక్తిని రెట్టింపు చేస్తోంది. అందరూ వేచి చేస్తున్న 'బ్రహ్మాస్త్రం' పార్ట్-1 ట్రైలర్ ను జూన్ 15న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు.ఇకపోతే 'బ్రహ్మాస్త్ర' సినిమాలో డీజే శివ పాత్రలో నటిస్తున్నానని రణబీర్ తెలిపారు. ఇందులో తనకు నిప్పుతో విచిత్రమైన అనుబంధం ఉంటుందని పేర్కొన్నారు. ఫాక్స్ స్టార్ స్టూడియోస్ సమర్పణలో ధర్మ ప్రొడక్షన్స్ - ప్రైమ్ ఫోకస్ బ్యానర్స్ పై భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని నిర్మించారు. ప్రీతమ్ సంగీతం సమకూర్చారు.పాన్ ఇండియా స్థాయిలో హిందీతో పాటుగా తెలుగు తమిళం కన్నడ మలయాళ భాషల్లో 'బ్రహ్మాస్త్ర' సినిమా రిలీజ్ కానుంది. సౌత్ ఇండియాలో ఎస్ఎస్ రాజమౌళి ఈ మాగ్నమ్ ఓపస్ కు సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మూవీని ప్రమోట్ చేసే బాధ్యత తీసుకున్నారు.

## తమన్నా షాకింగ్ ట్రాన్స్‌పర్మేషన్..ఇదెలా సాధ్యం?

అబ్బాయి అమ్మాయిగా మారడం చూసాం. దీనికి శాస్త్రీయ ఆధారాలున్నాయి. కానీ అమ్మాయి అబ్బాయిగా మారింది ఎక్కడా లేదు. దీనికి ఎక్కడా ఆధారాలు కూడా లేవు. కానీ తాజాగా ఓ అమ్మాయి అబ్బాయిగా మారింది. గుమ్మం..తలుపులు ముందు చీర కట్టులో ఎంతో అందంగా కనిపిస్తుంది. అదే గుమ్మం దాటి..తలుపులు మూస్తే అబ్బాయిగా మారిపోతుంది.నిజంగా ఈ షాకింగ్ ట్రాన్సపర్మేషన్ కి అవాక్కవ్వాల్సిందే. ఆ అమ్మాయి..అబ్బాయి ఎవరో కాదు మిల్క్‌బ్యూటీ తమన్నా..ఇన్ స్టారీల్స్ లో భాగంగా అమ్మడు ఇలాంటి వీడియో ఒకటి చేసి నెట్టింట అభిమానులకు షేర్ చేసింది. అమ్మడు నాచు కలర్ చీర




కట్టులో ఎంతో అందంగా కనివిస్తుంది. ఆ క్షణమే మళ్లీ అబ్బాయి గా ప్యాంట్..టీ షర్ట్..మీసాలు..హెయిర్ స్టైల్ తో అచ్చంగా అబ్బాయిలా మారిపోతుంది.దానికి సంబంధించిన వీడియో ఒకటిప్పుడు నెటింట వైరల్ గా మారింది. ఇలాంటి సరదా వీడియోలు తమన్నాకి కొత్తేంకాదు. గతంలో ఇలాంటి అల్లరి వీడియోలు చేసి బోలెడంత పాపులారిటీ కొట్టేసింది. వాటికి ఇన్ స్టాలో లో మంచి లైక్స్..షేర్స్ వచ్చాయి. మళ్లీ ఇప్పుడు అలాంటి ప్రయత్నంతో ముందుకొచ్చింది. ప్రస్తుతం ఆ వీడియో నెట్టింట వైరల్ గా మారింది.ఇక తమిల్కీ బ్యూటీ టెంప్టింగ్ సెగ మరోవైపు యాధావిధిగా కొనసాగుతూనే ఉంది. కొత్త కొత్త ఫోటోలతో యువతలో మంటలు రేపుతుంటుంది. ఈసారి వాటికి కాస్త బ్రేక్ ఇచ్చి ఇలా కొత్తగా ప్రయత్నించింది. తమన్నా షాకింగ్ ట్రాన్స్ఫర్మేషన్ అందర్నీ ఆశ్చర్య పరుస్తుంది. పురుషుడు ఎక్స్ ప్రెషన్స్ ని చక్కగా క్యారీ చేసిందంటూ ప్రశంసలందుకుంటుంది.ఇక తమన్నా సినిమాల విషయానికి వస్తే 'ఎఫ్ -3' తో మరో బ్లాక్ బస్టర్ ని ఖాతాలో వేసుకుంది. దీంతో ఎఫ్ -4 లో అదే రోల్ కన్ఫమ్ చేసుకుందని చెప్పొచ్చు. ఎఫ్ -3 సక్సెస్ అయిన నేపథ్యంలో ఎఫ్-4 ఉంటుందని దర్శకుడు అనీల్ రావిపూడి ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆ సినిమా ఎప్పుడైనా తెరకెక్కే అవకాశం ఉంటుంది.ఎప్పుడు తీసినా తమన్నా రోల్ మాత్రం తమన్నాకే అంకితం చేస్తారనడంలో ఎలాంటి సందేహంలో లేదు. మరో నటితో రీప్లేస్ చేసినా తమన్నా అందించిన ఫీల్ ని మరో నటి తీసుకురాలేదు. కాబట్టి ఎఫ్ -2 ఫ్రాంచైజీకి తమన్నా. .మోహరీన్ ...వెంకటేష్..వరుణ్ తేజ్ లు పర్మినెంట్ నటులుగా చెప్పొచ్చు.మన్నా ఇతర ప్రాజెక్ట్ లు సంగతి చూస్తే 'గుర్తుందా శీతాకాలంలో' హీరోయిన్ గా నటిస్తోంది. మెగాస్టార్ చిరంజీవి నటిస్తోన్న 'భోళా శంకర్' లోనూ తమన్నాని తీసుకున్నారు. 'దటీజ్ మహాలక్ష్మి' లో నటించింది. కానీ ఆ ప్రాజెక్ట్ రిలీజ్ కి నోచుకోలేదు. ఇక బాలీవుడ్ లో 'బోల్ చుడాయాన్'.. 'ప్లాన్ ఏ ప్లాన్ బి'..'బాబ్లీ బౌన్సర్' లో నటిస్తోంది.

## ఎగ్ కర్రీ గుర్తుంది.. ఒడిలో కూర్చోబెట్టుకుని ఆమెకు తినిపిస్తా

బాలీవుడ్ లో మోస్ట్ బ్యూటీఫుల్ అండ్ క్యూట్ కపుల్ గా గుర్తింపు దక్కించుకున్న రణ్వీర్ సింగ్ మరియు దీపిక పదుకునేల వైవాహిక బంధం ముచ్చట్లు ఎన్నాళ్లు విన్నా పూర్తి అవ్వవు. ఇద్దరు కూడా తమ జీవిత భాగస్వామి గురించి అంతా ఇంతా అంటూ గొప్పలు చెబుతూ ఉంటారు. ఇద్దరి మద్య ప్రేమ ఏ స్థాయిలో ఉందో ఆ మాటలను చూస్తూ.. వింటే అర్థం అవుతుంది. తాజాగా రణ్వీర్ సింగ్ భార్య దీపిక పదుకునే గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. దీపిక తన కోసం లాక్ డౌన్ సమయంలో చాలా వంటలు చేసి పెట్టింది. ఆ సమయంలో నేను ఎక్కువగా ఆమె వంటలను తింటూ ఎంజాయ్ చేశాను. చైనీస్ వంటకాలు.. ఇంకా రకరకాల వంటకాలను ఆమె నా కోసం ప్రత్యేకంగా చేయడంను ఎప్పటికి మర్చిపోలేను. ఆమె ఒక మంచి కుక్. కాని



దురదృష్టవశాత్తు నేను ఒక మంచి వంటవాడిని కాలేక పోయాను. తాను అసలు వంట చేయలేను అన్నాడు.కొన్నాళ్ల క్రితం ఎగ్ కర్రీ నేర్చుకుని వండి దీపిక కు పెట్టాలి అనుకుంటున్నాను అంటూ ఒక ఇంటర్వ్యూలో రణ్వీర్ సింగ్ చెప్పుకొచ్చాడు. అప్పటి నుండి కూడా మీరు ఎగ్ కర్రీని వండి దీపికకు పెట్టారా.. లేదంటే ఆ విషయాన్ని మర్చి పోయారా అంటూ చాలా మంది ప్రశ్నిస్తున్నారట. ఆ విషయమై కూడా తాజాగా ఒక చిట్ చాట్ లో రణ్వీర్ సింగ్ ఫుల్ క్లారిటీ ఇచ్చినట్లుగా మాట్లాడాడు.తాను ఎగ్ కర్రీ విషయంను మర్చి పోలేదు. తప్పకుండా మేము ఇద్దరం కలిసి ఒక రోజు ఎగ్ కర్రీతో భోజనం చేస్తాం అన్నట్లుగా చెప్పుకొచ్చాడు. తాము ఇటీవల కొత్త ఇల్లు తీసుకున్నాం. కొత్త ఇంట్లో అంతా చాలా బాగుంటుందని ఆశిస్తున్నాను. మా ఇద్దరి సంతోషం ఆ ఇంట్లో మరింతగా పెరుగుతుందనే నమ్మకం కూడా వ్యక్తం అవుతుందని చెప్పుకొచ్చింది.నాకు వంట రాదు కాని ఖచ్చితంగా కొత్త ఇంట్లో దీపిక కోసం బ్రేక్ ఫాస్ట్ రెడీ చేసి లేపి ఆమెకు నా ఒళ్లో కూర్చోబెట్టుకుని తినిపించాలని ఉంది అంటూ రణ్వీర్ సింగ్ చెప్పుకొచ్చాడు. రణ్వీర్ ఎంత ప్రేమగా దీపిక ను చూసుకుంటాడో పలు సందర్భాల్లో వెల్లడి అయ్యింది.ఇద్దరు కలిసి బయటకు వస్తే ఆమె కొంగు పట్టుకుని ఆమె వెనుకే తిరగడం ఎన్నో సార్లు చూశాం. అందుకే రణ్వీర్ సింగ్ వంటి భర్త కావాలని చాలా మంది అమ్మాయిలు కోరుకుంటూ ఉంటారు.

## ఏడు కోట్లా! అంత సీన్ లేదు! సిరాజ్‌ను వదిలేస్తే.. చీప్‌గానే కొనుక్కోవచ్చు!



ఐపీఎల్ మెగావేలం-2022కు ముందు రాయల్ చాలెంజర్స్ బెంగళూరు టీమిండియా పేసర్ మహ్మద్ సిరాజ్‌ను ఏడు కోట్ల రూపాయలకు రిటైన్ చేసుకుంది. గత సీజన్‌లో పర్పుల్ క్యాప్ గెలిచిన హర్షల్ పటేల్‌ను కాదని సిరాజ్‌ను అట్టిపెట్టుకుంది. అయితే, వేలంలో 10.75 కోట్లు వెచ్చించి అతడిని మళ్లీ కొనుగోలు చేసింది. ఈ క్రమంలో హర్షల్ ఈ సీజన్‌లో 15 మ్యాచ్‌లలో కలిపి 19 వికెట్లు పడగొట్టాడు. కానీ, సిరాజ్ మాత్రం అంచనాలకు అనుగుణంగా రాణించలేకపోయాడు. ఆడిన 15 మ్యాచ్‌లలో అతడు తీసినవి కేవలం 9 వికెట్లు. సమర్పించుకున్న పరుగులు 514. ఇందులో 31 సిక్సర్లు ఉండటం గమనార్హం. ఈ క్రమంలో సిరాజ్ బౌలింగ్ తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ బ్యాటర్ ఆకాశ్ చోప్రా సిరాజ్ గురించి కీలక వ్యాఖ్యలు చేశాడు. రానున్న సీజన్‌లో వేలానికి ముందే అతడిని రిలీజ్ చేయాలని ఆర్సీబీ యాజమాన్యానికి సూచించాడు. "మహ్మద్ సిరాజ్‌ను ఏడు కోట్లకు రిటైన్ చేసుకున్నారు. ఒకవేళ అవకాశం ఉంటే మీరు అతడిని వదిలేయొచ్చు. ఒకవేళ అతడిని రిలీజ్ చేస్తే ఎవరిని తీసుకోవాలి? అనేది పెద్ద ప్రశ్న.నిజానికి అతడి స్థానంలో మరో ఇండియన్ బౌలర్‌ను తీసుకోవాలి. ఇదంతా పక్కన పెడితే.. సిరాజ్‌ను వదిలేస్తే వేలంలో చీప్‌గా కొనుక్కోవచ్చు" అని సలహా ఇచ్చాడు. ఇప్పుడు అతడికి ఏడు కోట్ల ధర పలికే సీన్ లేదంటూ ఘాటు వ్యాఖ్యలు చేశాడు.ఇక ఈ ఎడిషన్‌లో జోష్ హాజిల్‌వుడ్, హర్షల్ పటేల్ అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్నారన్న ఆకాశ్ చోప్రా.. ఆకాశ్ దీప్ సైతం పర్వాలేదనిపించాడన్నాడు. ఒకవేళ సిరాజ్‌ను ఆర్సీబీ రిటైన్ చేసుకోవాలని భావిస్తే బాగానే ఉంటుందని, అయితే సీజన్ మాత్రం బాగుండదు అంటూ కామెంట్ చేశాడు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190